# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి, సంపుటి : 01, సంచిక : 166, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) శుక్రవారం - 23 - ఆగష్టు - 2024


## సంతాపం తెలిపి, పరిహారం ఇస్తే సరిపోదు: పవన్ కల్యాణ్




- అచ్యుతాపురం ఫార్మా కంపెనీలో ప్రమాదం బాధాకరమన్న పవన్
- సంస్థ యాజమాన్యం నిర్లక్ష్యం ఉన్నట్టుగా తెలుస్తోందని వ్యాఖ్య
- ఒకేరోజు 13,326 గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నామన్న పవన్

అమరావతి: అచ్యుతా పురం లోని ఫార్మా కంపెనీలో చోటు చేసు కున్న ప్రమాదం చాలా బాధాకరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.

## హైదరాబాద్ ఈడీ కార్యాలయం ఎదుట ధర్నాలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి




కేంద్రం వైఖరిని నిరసిస్తూ దేశంలోని ఈడీ కార్యాలయాల ఎదుట కాంగ్రెస్ ఆందోళనలు

హైదరాబాద్‌లో ధర్నాలో పాల్గొని ప్లకార్డ్ ప్రదర్శించిన ముఖ్యమంత్రి

16 మంది ప్రధానుల కంటే మోదీ రెండింతలు అప్పులు చేశారని విమర్శ

# చంద్రబాబు మార్క్ ఇంకా ఏపీలో కనపడలేదా ?

## బాబు పథకాలను ఎప్పుడు ఇస్తారు


- ఏపీలో చంద్రబాబు వస్తే పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుంది అనుకున్న వారికి ఇపుడు కొంత నిరాశ అయితే తప్పడం లేదు
- నాలుగవ సారి ఏపీకి సీఎం అయిన చంద్రబాబు తన మార్క్ వేస్తున్నారా అన్నదే చర్చనీయాంశం
- ప్రభుత్వం బయటకు ఏమీ చెప్పకపోయినా పాలన సాగుతున్న తీరు అడపా తడపా పథకాలు అన్నవి లేవు అన్న క్లారిటీ వస్తోంది
- జగన్ ఓడినా 40 శాతం ఓట్లు వచ్చాయీ అంటే అవి నగదు బదిలీ పథకాల వల్లనే అని కూడా విశ్లేషిస్తున్నారు
- చంద్రబాబు విషయం తీసుకున్నా క్యాడర్ కి ఏమీ ఇప్పటిదాకా అయితే చేయలేదు

**చంద్రబాబు అంటే విజనరీ అని పేరు. బాబు అంటే అడ్మినిస్ట్రేటర్ అని కూడా పేరు**

అమరావతి : చంద్రబాబు అంటే విజనరీ అని పేరు. బాబు అంటే అడ్మినిస్ట్రేటర్ అని కూడా పేరు. ఉమ్మడి ఏపీ సీఎం గా తొమ్మిదేళ్ళ పాటు పాలించిన చంద్రబాబు తనదైన మార్క్ పాలనలో చూపించారు. ఇక 2014 నుంచి 2019 దాకా విభజన ఏపీలో కూడా ఆయన తన పద్ధతిలో పాలన సాగించారు. ఇపుడు నాలుగవ సారి ఏపీకి సీఎం అయిన చంద్రబాబు తన మార్క్ వేస్తున్నారా అన్నదే చర్చనీయాంశంగా మారింది. ఏపీలో చంద్రబాబు వస్తే పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుంది అనుకున్న వారికి ఇపుడు కొంత నిరాశ అయితే తప్పడం లేదు. ఇంకా ఆ దిశగా సంకేతాలు ఏవీ లేకపోవడమే దానికి కారణం. దీంతో ప్రజలు బాబు మార్క్ ఏదీ అని చర్చించుకుంటున్నారు. ఇక ప్రభుత్వం బయటకు ఏమీ చెప్పకపోయినా పాలన సాగుతున్న తీరు అడపా తడపా కూటమి మంత్రులు నేతలు ఇస్తున్న ప్రకటనలు బట్టి చూస్తే ఈ ఏడాదికి సంక్షేమ పథకాలు అన్నవి లేవు అన్న క్లారిటీ వస్తోంది. బాబు వస్తే రియల్ ఎస్టేట్ రంగం మిగతా..2లో

అదే చంద్రబాబు విషయం తీసుకున్నా క్యాడర్ కి ఏమీ ఇప్పటిదాకా అయితే చేయలేదు అని అంటున్నారు. ఓట్లేసి భారీ మెజారిటీతో బంపర్ సీట్లు ఇచ్చిన ప్రజలకు కూడా బాబు ఏమీ చేయలేదు. అన్నా క్యాంటీన్లు అన్నది పెద్ద సంక్షేమ పథకం ఏమీ కాదు. ప్రైవేట్ గా కూడా దాతలు చాలా మంది భోజనం పెడుతున్నారు. అలా నిత్యాన్నదానం ఎక్కడో ఒక చోట జరుగుతూనే ఉంటాయి. ఇదంతా ఎవరి ఆర్థిక స్తోమత ఎంత అన్న దానిని బట్టి ఉంటుంది.

వివరాలు 2లో..



## డాక్టర్ల డిమాండ్లకు దిగొచ్చిన బెంగాల్ ప్రభుత్వం..
## ఆర్‌జీ కర్ ఆసుపత్రి అధికారుల బదిలీ!

దేశవ్యాప్తంగా ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటనపై నిరసనలు

ఆర్జీ కర్ వైద్యకళాశాల మాజీ ప్రిన్సిపల్ డా. సందీప్ ఘోష్ పదవి నుంచి తొలగింపు

నేషనల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ గా సుహ్రితా పాల్

ఆర్జీ కర్ ప్రిన్సిపల్ గా మానస్ కుమార్ బంధోపాధ్యాయ నియామకం




వివరాలు 2లో..

## జనగణనకు మోక్షం..
## వచ్చే నెల నుంచి జనాభా లెక్కలు షురూ?

18 నెలల పాటు

కొనసాగే అవకాశం

కేంద్ర ప్రభుత్వ వర్గాల వెల్లడి

2021లో జరగాల్సి ఉన్న ప్రక్రియ

కోవిడ్ కారణంగా వాయిదా




వివరాలు 2లో..

## ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడితే అదే వారికి చివరి రోజు కావాలి




- నేరం చేస్తే శిక్షలు తప్పవనే భయం కల్పించాలన్న సీఎం
- పోలీసింగ్ లో స్పష్టమైన మార్పు కనిపించాలని సూచన
- ప్రజలకు భద్రత విషయంలో గట్టి భరోసా ఇచ్చేలా పోలీసు శాఖ పని చేయాలన్న చంద్రబాబు

# విగ్రహాల చుట్టూ తిరుగుతోన్న తెలంగాణ రాజకీయం..

తెలంగాణలోని మూడు ప్రధాన పార్టీలు సచివాలయంలో విగ్రహాల ఏర్పాటుపై పోటా పోటీ ప్రకటనలు

అసలు అక్కడ రాజకీయ నాయకుల విగ్రహాలు వద్దే వద్దంటూ షాకిచ్చారు ఓ బీజేపీ ఎమ్మెల్యే

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి సచివాయంలో రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టేందుకు ఏర్పాట్లు

ఎవరి విగ్రహం పెట్టాలో ప్రజలనే అడుగుదామని ఆయన అన్నారు




2లో

హైదరాబాద్ : మొన్న రాజీవ్ గాంధీ, నిన్న తెలంగాణ తల్లి, నేడు వాజ్‌పేయ్ ఇలా తెలంగాణలోని మూడు ప్రధాన పార్టీలు సచివాలయంలో విగ్రహాల ఏర్పాటుపై పోటా పోటీ ప్రకటనలు చేస్తుంటే.. అసలు అక్కడ రాజకీయ నాయకుల విగ్రహాలు వద్దే వద్దంటూ షాకిచ్చారు

తెలంగాణ సచివాలయంలో మా నాయకుడు రాజీవ్ విగ్రహం పెడతామని కాంగ్రెస్ అంటే.. మేం అధికారంలోకి వచ్చాక ఆ విగ్రహాన్ని తొలగించి తెలంగాణ తల్లి విగ్రహం పెడతామని కౌంటర్ ఇచ్చింది బీఆర్ఎస్. మీరు మీరు విగ్రహాలు పెట్టుకుంటూ ఉంటే మేం చూస్తూ ఊరుకోవాలా అంటూ బీజేపీ లైన్లోకి వచ్చేసింది. అక్కడ మాజీ ప్రధాని వాజ్ పేయ్ విగ్రహం పెట్టాలని మాకూ ఉంది కానీ మేం ఇప్పుడు ఆ చర్చ పెట్టడంలేదంటోంది.

## 'ఉక్రెయిన్'కు శాంతియుత పరిష్కారం



2లో

జెలెన్‌స్కీతో ఆ కోణంలో చర్చిస్తా: మోదీ తొలిసారి కీవ్‌లో అడుగు

ముందుగా పోలండ్‌కు చేరుకున్న భారత ప్రధాని

దిల్లీ, వార్తా: ఉక్రెయిన్ ఘర్షణకు శాంతియుత పరిష్కారం లభించడానికి ఆ దేశాధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీతో వివిధ దృక్కోణాలను పంచుకోనున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ తెలి పారు. పోలండ్, ఉక్రెయిన్ దేశాల పర్యటనకు బయల్దేరే ముందు ఆయన ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. మిగతా..2లో

## మోదీ గారూ... మీ ప్రవర్తన చాలా సిగ్గుచేటు




- అదానీని కాపాడేందుకు మోదీ కుటిల యత్నాలు చేస్తున్నారన్న షర్మిల
- బ్రిటీష్ వారితో పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన ఘనత కాంగ్రెస్ దని వ్యాఖ్య
- కార్పొరేట్ల రిమోట్ తో మోదీ సర్కార్ నడుస్తోందని ఎద్దేవా

అమరావతి: ప్రధాని నరేంద్ర మోదీపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల మండిపడ్డారు. మిగతా..2లో

## బీఆర్ఎస్ సన్నాసులను నమ్ముకుని ఆగం కావొద్దు




- రూ. 2 లక్షల రుణమాఫీకి కట్టుబడి ఉన్నామన్న రేవంత్
- త్వరలోనే ప్రతి రుణం మాఫీ అవుతుందని హామీ
- బీఆర్ఎస్ అబద్ధాలు ప్రచారం చేస్తోందని మండిపాటు

హైదరాబాద్ : బీఆర్ఎస్ పార్టీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి ఫైర్ అయ్యారు.

## మృతుల కుటుంబాలకు రూ. కోటి చెప్పన పరిహారం ప్రకటించిన చంద్రబాబు




2లో

అచ్యుతాపురం ప్రమాద బాధితులను పరామర్శించిన చంద్రబాబు

ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం హామీ

వైసీపీ తప్పులు చేసి ప్రభుత్వాన్ని విమర్శిస్తోందని మండిపాటు

# సొంత జిల్లా నుంచి ప్రక్షాళన షురూ..!



2లో

వైసీపీ అధినేత వైఎస్ జగన్ సంచలన నిర్ణయం.. ఈ క్రమంలోనే తన సొంత జిల్లా నేతలకు దిశానిర్దేశం చేసినట్టు తెలుస్తుంది. ఉమ్మడి కడప జిల్లా వైసీపీకి కంచుకోటగా ఉండేది. అయితే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఈ కోటకు బీటలు బారాయి.. ఉమ్మడి కడప జిల్లాలోని 10 నియోజకవర్గాలలో మూడు అంటే మూడు స్థానాల్లో మాత్రమే వైసీపీ గెలుచుకోగలిగింది.

అమరావతి : ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ చాలా వ్యూహాత్మకంగా మిగతా..2లో

ఎక్కడ నష్టపోకుండా పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ముందడుగులు

ఈ క్రమంలోనే తన సొంత జిల్లా నేతలకు దిశానిర్దేశం చేసినట్టు తెలుస్తుంది

నాలుగు నెలల పార్టీ కోసం కష్టపడాలని ప్రతి ఒక్కరికి సూచించినట్లు తెలుస్తోంది

## సంతాపం తెలిపి, పరిహారం ఇస్తే సరిపోదు: పవన్ కల్యాణ్

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రమాదం వెనుక సంస్థ యాజమాన్యం నిర్లక్ష్యం ఉన్నట్టుగా తెలుస్తోందని చెప్పారు. పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని గతంలో చాలా సార్లు చెప్పామని అన్నారు. ప్రజలు, కార్మికుల భద్రత కోసం సేఫ్టీ ఆడిట్ చేయించాలని చెప్పారు. కాలుష్య నియంత్రణ శాఖ తన పరిధిలో ఉందని... భద్రత వేరే శాఖ కిందకు వస్తుందని అన్నారు. మంగళగిరిలోని తన నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రతి వారం ఏదో ఒక ప్రమాదం జరగడం బాధను కలిగిస్తోందని పవన్ చెప్పారు. సంతాపం తెలిపి, పరిహారం ఇస్తే సరిపోదని అన్నారు. రాబోయే 3 నెలల్లో పరిశ్రమల భద్రతపై కార్యాచరణ సిద్ధం చేస్తామని చెప్పారు. గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పవన్ తెలిపారు. పంజాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతంపై ఎన్డీయే కూటమి హామీ ఇచ్చిందని చెప్పారు. పంచాయతీ రాజ్ మలిదశ సంస్కరణలు మొదలుపెట్టామని తెలిపారు. ఒకేరోజు 13,326 గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నామని చెప్పారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత పెంచేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

## హైదరాబాద్ ఈడీ కార్యాలయం ఎదుట ధర్నాలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ :ప్రముఖ పారిశ్రామికవేత్త అదానీకి వ్యతిరేకంగా ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు టీపీసీసీ అధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. కేంద్ర సంస్థల్ని తమ గుప్పిట్లో పెట్టుకొని కొందరికి మాత్రమే లబ్ధి చేకూరేలా ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వ్యవహరిస్తున్నారని, ముఖ్యంగా అదానీకి లబ్ధి చేకూరుస్తున్నారని, దీనిని నిరసిస్తూ దేశంలోని అన్ని ఈడీ కార్యాలయాల ఎదుట కాంగ్రెస్ పార్టీ గురువారం నాడు ఆందళనలు నిర్వహించింది. ఇందులో భాగంగా రేవంత్ రెడ్డి హైదరాబాద్ ఈడీ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... అదానీ వ్యవహారాన్ని చట్టసభల్లో రాహుల్ గాంధీ బయటపెట్టారన్నారు. భారత్‌కు రూ.183 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని, ఇందులో 16 మంది ప్రధానులు చేసిన అప్పుల కంటే ప్రస్తుత ప్రధాని మోదీ రెండింతలు అప్పుచేశారని విమర్శించారు. తన పరివారాన్ని కాపాడుకోవడానికే ఆయన ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దేశాన్ని మోదీ, అమిత్ షా, అదానీ, అంబానీ చెరబట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదానీ మెగా కుంభకోణంపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. సెబీ చైర్ పర్సన్ అక్రమాల పైనా జేపీసీ వేయాలన్నారు. ఇప్పుడు తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఉందన్నారు. కాగా, ఈ ఆందోళనలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి సత్యం విజయం సాధిస్తుందని ప్లకార్డును ప్రదర్శించారు.

అదానీ ఆస్తులపై ఈడీకి ఫిర్యాదు

సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ధర్నా అనం తరం అదానీ ఆస్తుల వ్య వహారంపై ఈడీ అధికారులకు ఫిర్యాదు చేశారు. అదానీ కుంభకోణంపై విచారణ జరపాలని వినతిపత్రం ఇచ్చారు.

## ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడితే అదే వారికి చివరి రోజు కావాలి

అమారవతి: మహిళలపై హింస విషయంలో చాలా కఠినంగా ఉండాలని, ఆడ బిడ్డల జోలికి వస్తే ..అదే తనకు చివరి రోజు అనే విషయం నేరస్తులకు అర్థం కావాలని సీఎం చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో పోలీసింగ్ లో స్పష్టమైన మార్పు కనిపించాలని, నేరం చేస్తే శిక్ష తప్పదు అనే భయం కనిపించేలా పోలీసు శాఖ పని చేయాలని సూచించారు. నేరం జరిగిన తర్వాత నేరస్తులను పట్టుకోవడం, శిక్షించడం ఒక ఎత్తు అయితే ..అసలు నేరం చేయాలంటేనే భయపడే పరిస్థితి కల్పించాలన్నారు. వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో హోంశాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. హోంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ ద్వారకా తిరుమలరావుతో పాటు పోలీస్ శాఖలోని ఉన్నతాధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రజలకు భద్రత విషయంలో గట్టి భరోసా ఇచ్చేలా పోలీసు శాఖ పని చేయాలని, పూర్తి స్థాయి శాంతి భద్రతలతో మళ్లీ ప్రశాంతమైన రాష్ట్రంగా ఏపీ కనిపించాలని చెప్పారు. రాజకీయ ముసుగులో ఎవరైనా అరాచకాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరించాలని సీఎం అన్నారు. శాంతి భద్రతలు కాపాడే విషయంలో, నేరాల విచారణ, నేరస్తులకు శిక్షల విషయంలో అధికారులు ఫలితాలు కనిపించేలా పనిచేయాలని చంద్రబాబు సూచించారు. సమీక్షలో తొలుత గత పదేళ్లలో పోలీసు శాఖలో నెలకొన్న పరిస్థితులపై సీఎం చంద్రబాబుకు అధికారులు వివరించారు. సమీక్ష అనంతరం హోంమంత్రి అనిత మీడియాతో మాట్లాడుతూ సమావేశం వివరాలను వెల్లడించారు. గత వైసీపీ ప్రభుత్వం సీసీ కెమెరాల బిల్లులు కూడా చెల్లించలేదని విమర్శించారు. సీసీ కెమెరాల నిర్వహణ కూడా సరిగ్గా లేదని అన్నారు. మహిళల భద్రత గురించి వైసీపీ నేతలు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.

## మోదీ గారూ... మీ ప్రవర్తన చాలా సిగ్గుచేటు

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల మండిపడ్డారు. ప్రముఖ వ్యాపారవేత్త అదానీని కాపాడేందుకు మోదీ కుటిల యత్నాలు చేస్తున్నారని ఆమె విమర్శించారు. విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ స్వాతంత్ర్యమే లక్ష్యంగా బ్రిటీష్ వారిపై పోరాడిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని ఆమె అన్నారు. అలుపెరుగని పోరాటం చేసి దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిందని చెప్పారు. మోదీ హయాంలో కార్పొరేట్ శక్తులు ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నాయని... ప్రజల ఆస్తులను దోచుకుంటున్నాయని విమర్శించారు. ప్రజలను లూటీ చేస్తున్న జలగలను తరిమికొడతామని చెప్పారు. కార్పొరేట్ల చేతిలో ఉన్న రిమోట్ కంట్రోల్ తో మోదీ సర్కార్ నడుస్తోందని అన్నారు. దేశాన్ని కాపాడుకోవడం కోసం కాంగ్రెస్ మరో పోరాటం చేస్తుందని చెప్పారు. ప్రభుత్వ సంస్థలను జేబు సంస్థలుగా మార్చుకుని, ప్రతిపక్షాల మీద కక్షపూరిత దాడులకు పాల్పడే మోదీ నియంత పాలనపై కాంగ్రెస్ పోరాడుతుందని అన్నారు. అదానీ కోసం దేశాన్ని దారుణ పరిస్థితుల్లోకి మోదీ నెట్టేశారని చెప్పారు. అదానీ వ్యాపారాలపై దర్యాప్తును ప్రారంభించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. అదానీ విషయంలో మోదీ ప్రవర్తిస్తున్న తీరు సిగ్గుచేటని మండిపడ్డారు.

## బీఆర్ఎస్ సన్నాసులను నమ్ముకుని ఆగం కావొద్దు

మొదటి పేజీ తరువాయి

రేవంత్ రెడ్డి మరోసారి ఫైర్ అయ్యారు. ఆ పార్టీని నమ్ముకుని ఆగం కావొద్దని రైతులకు సూచించారు. రూ. 2 లక్షల రైతు రుణమాఫీకి కాంగ్రెస్ ప్రభుత్వం 100 శాతం కట్టుబడి ఉందని చెప్పారు. అర్హులైన ప్రతి రైతుకు న్యాయం చేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. కొన్ని సాంకేతిక కారణాల వల్ల కొందరికి రుణమాఫీ జరగలేదని... త్వరలోనే ప్రతి రైతు రుణం మాఫీ అవుతుందని చెప్పారు. రుణమాఫీ కానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని... రాష్ట్రంలో మన ప్రభుత్వం అధికారంలో ఉందనే విష యాన్ని అందరూ గుర్తుంచుకోవాలని అన్నారు. రైతుల విషయంలో కొందరు దొంగ దీక్షలు చేస్తున్నారని రేవంత్ మండిపడ్డారు. సన్నాసులను నమ్ముకుని రైతులు రోడ్డెక్కాల్సిన అవసరం లేదని... మీ సమస్యలను వినేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. పదేళ్లు దోచుకున్నవాళ్లను, ఆరు నెలల క్రితం బొంద పెట్టినవాళ్లను మళ్లీ గ్రామాల్లోకి ఎందుకు రానిస్తున్నారని ప్రశ్నించారు. సోషల్ మీడియాలో బీఆర్ఎస్ పార్టీ అబద్ధా లను ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. రుణమాఫీ విషయంలో కేటీఆర్ పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని విమర్శించారు. రూ. లక్ష రుణమాఫీ చేసేందుకే బీఆర్ఎస్ ప్రభుత్వం ఆపసోపాలు పడిందని ఎద్దేవా చేశారు.

## మృతుల కుటుంబాలకు రూ. కోటి చొప్పున పరిహారం ప్రకటించిన చంద్రబాబు



అమరావతి : అచ్యుతాపురం సెజ్ లోని ఫార్మా కంపెనీ ప్రమాద బాధితులను ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పరామర్శించారు. ఈరోజు విశాఖపట్నం చేరుకున్న ఆయన... నేరుగా మెడికవర్ ఆసుపత్రికి వెళ్లారు. అక్కడ చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పే ప్రయత్నం చేశారు. బాధితులు త్వరగా కోలుకునేలా ప్రభుద్వం అన్ని చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. వైద్యులతో మాట్లాడి క్షతగాత్రులకు అందిస్తున్న చికిత్స వివరాలను తెలుసుకున్నారు. అనంతరం బాధితుల కుటుంబ సభ్యులతో చంద్రబాబు మాట్లాడారు. ఎవరూ భయపడొద్దని, ధైర్యంగా ఉండాలని ఆయన అన్నారు. ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం ఆసుపత్రి వెలుపల మీడియాతో మాట్లాడుతూ... ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదం కలచివేసిందని చెప్పారు. మృతుల కుటుంబాలకు రూ. కోటి చెప్పున పరిహారం అందజేస్తామని తెలిపారు. తీవ్రంగా గాయపడిన వారికి రూ. 50 లక్షలు, స్వల్ప గాయాలైన వారికి రూ. 25 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 60 రోజులు మాత్రమే అవుతోందని... ఈ ప్రమాదానికి ఎవరు కారణమని ప్రశ్నించారు. వైసీపీ తప్పులు చేసి... ఇప్పుడు తమ ప్రభుత్వాన్ని విమర్శిస్తోందని మండిపడ్డారు.

# చంద్రబాబు మార్క్ ఇంకా ఏపీలో కనపడలేదా ?

మొదటి పేజీ తరువాయి



ఇక 2014 నుంచి 2019 దాకా విభజన ఏపీలో కూడా ఆయన తన పద్ధతిలో పాలన సాగించారు. ఇపుడు నాలుగవ సారి ఏపీకి సీఎం అయిన చంద్రబాబు తన మార్క్ వేస్తున్నారా అన్నదే చర్చనీయాంశంగా మారింది. ఏపీలో చంద్రబాబు వస్తే పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుంది అనుకున్న వారికి ఇపుడు కొంత నిరాశ అయితే తప్పడం లేదు. ఇంకా ఆ దిశగా సంకేతాలు ఏవీ లేకపోవడమే దానికి కారణం. దీంతో ప్రజలు బాబు మార్క్ ఏదీ అని చర్చించుకుంటున్నారు. ఇక ప్రభుత్వం బయటకు ఏమీ చెప్పకపోయినా పాలన సాగుతున్న తీరు అడపా తడపా కూటమి మంత్రులు నేతలు ఇస్తున్న ప్రకటనలు బట్టి చూస్తే ఈ ఏడాదికి సంక్షేమ పథకాలు అన్నవి లేవు అన్న క్లారిటీ వస్తోంది. బాబు వస్తే రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటుంది అని భావించినా ఆ రంగం కూడా ఏపీలో ఏమీ పెద్దగా పెరగలేదు. దాంతో పాటు నగదు బదిలీ పథకాలు ఏవీ జనాలకు చేరలేదు. మరో వైపు చూస్తే అభివృద్ధి అన్నది కూడా పట్టాలెక్కలేదు. సగటు జనం తీరు ఎలా ఉంది అంటే అభివృద్ధి కావాలా డబ్బులు కావాలా అంటే డబ్బులే కావాలని అంటున్నారు. జగన్ డబ్బులు ఇచ్చినా ఓట్లు ఆయనకు రాలేదు, ఘోరంగా అధికారం నుంచి దిగిపోయారు. ఆ విషయమే కూటమిలో చర్చగా ఉంది. అలాగని పథకాలను ఆపేస్తే మాత్రం మొదటికే మోసం వస్తుంది అని అంటున్నారు. ఇది సాదా జనం చెప్పే మాట కాదు మేధావులు అంటున్న మాట. మరో వైపు చూస్తే జగన్ ఓడినా 40 శాతం ఓట్లు వచ్చాయి అంటే అవి నగదు బదిలీ పథకాల వల్లనే అని కూడా విశ్లేషిస్తున్నారు. అయితే జగన్ చేసిన తప్పు ఏమిటి అంటే అభివృద్ధి ఏమీ ఏపీలో చేయకుండా కేవలం నగదు బదిలీ పథకాలు నమ్ముకోవడం. దాని వల్లనే ఆయన నిండా మునిగారు అని అంటున్నారు. ఇక జగన్ ఎమ్మెల్యేల మీద కంట్రోల్ పెట్టుకోలేకపోయారు. అదే సమయంలో వారితో ఒక్క సమావేశం కూడా నిర్వహించలేక పోయారు. ప్రజల నుంచి గెలిచి వచ్చిన ఎమ్మెల్యేలకు ఏ మాత్రం అధికారం లేకుండా చేసి వాలంటీర్లను తెచ్చి నెత్తిన పెట్టారు. దాంతో జగనే దారుణంగా ఓటమి చూసారు. ఈ మొత్తం వ్యవహారంలో క్యాడర్ కూడా ఫుల్ సైలెంట్ కావడమే వైసీపీకి కొట్టిన శాపం అని కూడా అంటున్నారు. క్యాడర్ కి ఏమీ చేయకపోవడమే జగన్ చేసిన మరో తప్పు అని అంటున్నారు. అదే చంద్రబాబు విషయం తీసుకున్నా క్యాడర్ కి ఏమీ ఇప్పటిదాకా అయితే చేయలేదు అని అంటున్నారు. ఓట్లేసి భారీ మెజారిటీతో బంపర్ సీట్లు ఇచ్చిన ప్రజలకు కూడా బాబు ఏమీ చేయలేదు. అన్నా క్యాంటీన్లు అన్నది పెద్ద సంక్షేమ పథకం ఏమీ కాదు. ప్రైవేట్ గా కూడా దాతలు చాలా మంది భోజనం పెడుతున్నారు. అలా నిత్యాన్నదానం ఎక్కడో ఒక చోట జరుగుతూనే ఉంటాయి. ఇదంతా ఎవరి ఆర్థిక స్తోమత ఎంత అన్న దానిని బట్టి ఉంటుంది. ఈ రోజులలో చూస్తే జనాలు చాలా తెలివి అయిన వారుగా చెప్పాలి. వారు ఏ ఒక్కటీ మిస్ కారు. అన్నింటినీ గమనిస్తూనే ఉంటారు. బాబు పథకాలను ఎపుడు ఇస్తారు అన్నది కూడా ఎదురు చూస్తున్నారు. అలాగే మద్యం ధరలు ఎపుడు తగ్గిస్తారు అని కూడా ఆలోచిస్తున్నారు. హామీ మేరకు మద్యం ధరలను తగ్గించి నాణ్యమైన మందును అందించవచ్చు. కానీ అలా ఒక్కసారిగా మద్యం ధరలను తగ్గిస్తే ఆదాయం తగ్గి రాష్ట్ర ఖజానా వెలవెలబోతోంది అని అధికారులు ప్రభుత్వానికి చెబుతున్నారు. ఇక గెలిచిన ఎమ్మెల్యేలు ఎవరూ ఖాళీగా ఊరుకోరు కదా. అందుకే వారు పని మొదలెట్టేశారు అని అంటున్నారు. ఉద్యోగుల బదిలీల విషయంలో పెద్ద ఎత్తున సొమ్ము చేతులు మారింది అని అంటున్నారు. ఈ మేరకు నివేదికలు కూడా కూటమి సర్కార్ పెద్దల వద్దకు వెళ్లాయని అంటున్నారు. జగన్ కి ఎమ్మెల్యేల మీద కంట్రోల్ ఎలా లేదో బాబుకు కూడా అదే విధంగా ఎమ్మెల్యేల మీద కంట్రోల్ లేకుండా పోయింది అని కూడా అంటున్నారు. ఎందుకు అంటే ఉద్యోగులు అధికారుల బదిలీ విషయంలోనే ఎమ్మెల్యేలు చాలా ముందుకు పోయారు. డబ్బులు పెద్ద ఎత్తున చేతులు మారాయి అన్న ప్రచారంలో వాస్తవాలు ఏమిటి అన్నది తెలియాల్సి ఉంది. మరో వైపు చూస్తే ప్రపంచం అంతా ఆర్థిక మాంద్యం ఉంది.ఈ నేపథ్యంలో హెచ్ సీ ఎల్ ఏకంగా ఏపీలో 15000 ఉద్యోగాలు సృష్టించి ఇవ్వగలదా అన్నది కూడా మరో చర్చగా ఉంది. దీని మీద కూటమి పెద్దలు చెబుతున్నది కూడా ఆలోచించాల్సి ఉంది అని అంటున్నారు. ఒక వైపు చూస్తే అమెరికాలో పెద్ద ఎత్తున జాబ్ మార్కెట్ అయితే పడిపోయింది అని అంటున్నారు. కానీ హెచ్ సీ ఎల్ మాత్రం సాప్ లో ఏకంగా 15 వేల ఉద్యోగాలు ఎలా ఇవ్వగలదు అన్న చర్చ కూడా ముందుకు వస్తోంది. ఇక చంద్రబాబు అసలు సిసలు ప్రయారిటీ అయిన అమరావతి రాజధాని విషయంలో ప్రపంచ బ్యాంకు పదిహేను వేల కోట్ల రూపాయలు అప్పు ఇస్తుంది అని తెగ ఊదరగొడుతున్నారు. ఆ పదిహేను వేల కోట్లు అమరావతి రాజధానికి ఏ మేరకు సరిపోతాయని కూడా ప్రశ్నలు ఉన్నాయి. లక్ష కోట్లు ఉంటేనే కానీ అమరావతిలో మౌలిక సదుపాయాల కల్పన అన్నది జరగదు అని అంటున్నారు. ఇక ఏపీలో మరో భారీ ప్రాజెక్టు పోలవరం విషయం చూస్తే కేంద్రం ఏమి ఇస్తుంది అన్నది ఎవరికీ తెలియదు. పదేళ్లలో కేవలం 15 వేల కోట్లు మాత్రమే ఇచ్చిన కేంద్రం ఇపుడు దానికి నాలుగు రెట్లు ఒకేసారి ఇచ్చి పోలవరం పూర్తి చేస్తుందా అన్నది పెద్ద ప్రశ్న. మొత్తం మీద చూసుకుంటే అటు డెవలప్మెంట్ కానీ ఉపాధి రంగం కానీ అలాగే సంక్షేమ పథకాలు కానీ ఏవీ కూడా ఇంకా ఒక అస్పష్ట రూపంలోనే ఉన్నాయి. చంద్రబాబు అయితే సమీక్షల మీద సమీక్షలు నిర్వహిస్తున్నారు. వాటి అవుట్ పుట్ ఏంటి అంటే ఖజానా ఖాళీ అని జనాలకు చెప్పడమే. ఆ మాటలు నమ్మి జనాలు ఊరుకుంటారా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న.

# విగ్రహాల చుట్టూ తిరుగుతోన్న తెలంగాణ రాజకీయం..

మొదటి పేజీ తరువాయి

అసలు అక్కడ రాజకీయ నాయకుల విగ్రహాలు వద్దే వద్దంటూ షాకిచ్చారు ఓ బీజేపీ ఎమ్మెల్యే. తెలంగాణ సచివాలయంలో మా నాయకుడు రాజీవ్ విగ్రహం పెడతామని కాంగ్రెస్ అంటే.. మేం అధికారంలోకి వచ్చాక ఆ విగ్రహాన్ని తొలగించి తెలంగాణ తల్లి విగ్రహం పెడతామని కౌంటర్ ఇచ్చింది బీఆర్ఎస్. మీరు మీరు విగ్రహాలు పెట్టుకుంటూ ఉంటే మేం చూస్తూ ఊరుకోవాలా అంటూ బీజేపీ లైన్లోకి వచ్చేసింది. అక్కడ మాజీ ప్రధాని వాజ్ పేయ్ విగ్రహం పెట్టాలని మాకూ ఉంది కానీ మేం ఇప్పుడు ఆ చర్చ పెట్టడంలేదంటోంది. ఇలా గత కొంత కాలంగా తెలంగాణలో రాజకీయం మొత్తం విగ్రహాల చుట్టూనే నడుస్తోంది. తెలంగాణ సచివాలయం పరిసరాల్లో రాజ్యంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం దగ్గర నుంచి మాజీ ప్రధానులు ఇందిరాగాంధీ, పి.వి నరసింహారావు విగ్రహాలు ఉన్నాయి. దేశం కోసం ప్రాణాలు అర్పించిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహం ఇక్కడ లేకపోవడం లోటుగా ఉందని సచివాలయంలో ఆయన విగ్రహం ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి సచివాయంలో రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టేందుకు ఏర్పాట్లు కూడా చేస్తున్నారు. రాజీవ్ విగ్రహం ఏర్పాటుపై సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేసిన వెంటనే రియాక్టయ్యారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ఆలస్యం చేసి వందలాది అమరవీరుల ప్రాణాలు బలిగొన్న కాంగ్రెస్ పార్టీకి చెందిన రాజీవ్ గాంధీ విగ్రహా ఏర్పాటును వ్యతిరేకిస్తున్నామని ప్రకటించారు. మరో నాలుగేళ్లలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని.. అప్పుడు సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహం తొలగించి ఆ స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహం పెడతామన్నారు కేటీఆర్. రుణమాఫీ అంశంపై ప్రజల్లో చర్చ




జరగకుండా ప్రజలను పక్కదారి పట్టించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి విగ్రహ రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు బండి సంజయ్. విగ్రహాల మీద జరుగుతున్న చర్చ అనవసరమని సచివాలయంలో వాజ్‌పేయి విగ్రహం పెట్టాలని మాకు కూడా ఉందని..ఎవరి విగ్రహం పెట్టాలో ప్రజలనే అడుగుదామని ఆయన అన్నారు. సచివాలయంలో వై నాట్ వాజ్‌పేయి విగ్రహం అని బండి సంజయ్ అంటే.. దానికి పూర్తి విరుద్ధంగా అసలు రాజకీయ నాయకుల విగ్రహాలే అవసరం లేదంటూ షాకిచ్చారు బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి. వీలైతే నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం లేదా, తెలంగాణ సస్యశ్యామలంగా ఉండటానికి కారణమైన రాణి రుద్రమదేవి విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు రాకేష్ రెడ్డి. మొత్తానికి సచివాయలంలో విగ్రహాల ఏర్పాటుపై తెలంగాణలోని మూడు ప్రధాన పార్టీల ప్రకటనలు చూస్తుంటే కాదేది రాజకీయాలకు అనర్హం అనే విషయం రుజువవుతోంది.

## సొంత జిల్లా నుంచి ప్రక్షాళన షురూ..!

మొదటి పేజీ తరువాయి

ముందుగా సొంత ఇంటిని చక్కదిద్దుకునే పనిలో జగన్ ఉన్నారు. అందుకే సొంత జిల్లాల నుంచే ప్రక్షాళన షురూ చేశారు. ముందుగా కడప, అన్నమయ్య జిల్లాల ఇంచార్జ్‌లను మార్చి తనదైన శైలిలో రాజకీయాలను మొదలుపెట్టారు. మొదట సొంత జిల్లాను చక్కదిద్దుకోగలిగితే, రాష్ట్రంలోని మిగిలిన క్యాడర్ అంతా చక్కదిద్దుకుంటుందని జగన్ భావిస్తున్నారట. ఈ క్రమంలోనే తన సొంత జిల్లా నేతలకు దిశానిర్దేశం చేసినట్టు తెలుస్తుంది. ఉమ్మడి కడప జిల్లా వైసీపీకి కంచుకోటగా ఉండేది. అయితే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఈ కోటకు బీటలు బారాయి.. ఉమ్మడి కడప జిల్లాలోని 10 నియోజకవర్గాలలో మూడు అంటే మూడు స్థానాల్లో మాత్రమే వైసీపీ గెలుచుకోగలిగింది. ఇంతవరకు ఇలాంటి పరాభవాన్ని ఎప్పుడూ చెవిచూడలేదు. గతంలో వైఎస్ హయాంలో కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా ఉన్న ఉమ్మడి కడప జిల్లా, వైఎస్ మరణానంతరం వైఎస్ జగన్ పెట్టిన వైసీపీకి కంచుకోటగా మారింది. అయితే రెండు దఫాలుగా తమ సత్తాను చాటి, కడప జిల్లాలో తమకు ఎదురు లేదు అంటూ నిలిచిన వైసీపీ నేతలు ఈసారి చతికిలాపడక తప్పలేదు. ఎన్డీయే కూటమి హవాకు వైసీపీ తోక ముడిచింది. కేవలం మూడు అంటే మూడు సీట్లు మాత్రమే గెలుచుకొని తమ పట్టును కోల్పోయింది. అందుకే జగన్ పార్టీలో ఏ విధమైన ఇబ్బందులు రాకుండా ముందుగా నేతలలో ధైర్యాన్ని నింపే పనిలో పడ్డారు. దానికోసం జిల్లాలో ప్రక్షాళన మొదలుపెట్టారు. ఇందులో భాగంగానే ఆగస్ట్ 21వ తేదీన జిల్లాలోని ముఖ్య నేతలు కార్యకర్తలకు ఫోన్లు చేసి తాడేపల్లికి రమ్మన్నారు. ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన జడ్పీ చైర్మన్ పదవిని టీడీపీ కొట్టుకుపోకుండా ముందస్తుగా చర్యలు తీసుకుని వెంటనే జడ్పీ చైర్మన్ ని నియమించారు. భీమటం చెందిన జడ్పిటిసి రామ గోవిందరెడ్డిని జడ్పీ చైర్మన్‌గా ఖరారు చేశారు. ఇక మిగిలినవి జిల్లా అధ్యక్ష పదవులు ఇందులో గతంలో కడప జిల్లా అధ్యక్షుడిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన సురేష్ బాబు ఉండగా, అన్నమయ్య జిల్లాకు రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షుడిగా ఉన్నారు. అయితే వీరి ఇరువురిని ఇప్పుడు మారుస్తూ జగన్ నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగానే కడప జిల్లాకు సొంత మేనమామ, కమలాపురం మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డిని జిల్లా పార్టీ అధ్యక్షుడిగా నియమించారు. అలాగే ఆయన కుమారుడు నరేన్ రామానుజన్ రెడ్డిని కమలాపురం ఇంచార్జ్‌గా నియమిస్తూ జగన్ నిర్ణయం తీసుకున్నారు. అలాగే అన్నమయ్య జిల్లా అధ్యక్షుడిగా ఉన్న శ్రీకాంత్ రెడ్డిని అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించి రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డిని జిల్లా అధ్యక్షులుగా నియమించారు. అయితే ఇప్పుడు రెండు జిల్లాలను కూడా రెడ్లకు కేటాయించడం విశేషం. అంతేకాకుండా కడప నగరంలో బీసీ నేతగా వైఎస్ కుటుంబానికి ఎంతో సన్నిహితుడిగా ఉన్న సురేష్ బాబును కాదని కమలాపురం మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డికి అధ్యక్ష పదవి కట్టబెట్టారు. అయితే అన్నమయ్య జిల్లా మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డికి అలాగే కడప జిల్లా మాజీ అధ్యక్షుడు సురేష్ బాబుకి ఇద్దరికీ కూడా పార్టీలో రాష్ట్ర నాయకత్వంలో సంచిత స్థానాలు కల్పించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. శ్రీకాంత్ రెడ్డికి అలాగే సురేష్ బాబుకి ఇద్దరికీ కూడా రాష్ట్ర విభాగంలో మంచి స్థానాలు ఇస్తామని హామీ తోనే కడప జిల్లా, అన్నమయ్య జిల్లాల అధ్యక్షులను మార్పు చేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే జిల్లాకు సంబంధించిన నేతలు అధినేత జగన్‌తో సమావేశమై కార్యాచరణ రూపొందించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ప్రతి ఒక్క నేతతో జగన్ ప్రత్యేకంగా మాట్లాడుతూ పార్టీని పార్టీ భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత నాయకులపై ఉందని దిశానిర్ధేశం చేశారు. రానున్న నాలుగు నెలల పార్టీ కోసం కష్టపడాలని ప్రతి ఒక్కరికి సూచించినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా పార్టీని మరింత బలోపేతం చేయాలి అంటే ముందు సొంత జిల్లా నుంచే మార్పులు చేర్పులు చేస్తే గాని పార్టీ బలోపేతం కాదు అనే ఉద్దేశంతోనే వైఎస్ జగన్ తనదైన శైలిలో రాజకీయం మొదలుపెట్టారని స్థానిక నేతలు అంటున్నారు. ఘోర పరాజయం పొందిన తరువాత పార్టీ ప్రక్షాళన చేయకపోతే చాలా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్న నేపథ్యంలో సొంత జిల్లా నుంచి ప్రక్షాళన మొదలుపెట్టినట్లు తెలుస్తోంది.

## డాక్టర్ల డిమాండ్లకు దిగొచ్చిన బెంగాల్ ప్రభుత్వం..
## ఆర్‌జీ కర్ ఆసుపత్రి అధికారుల బదిలీ!

ఢిల్లీ : కోల్‌కతా ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీంతో ఆమెకు మద్దతుగా నిరసనలు వెల్లువెత్తాయి. ఈ నిరసనలకు మమతా బెనర్జీ ప్రభుత్వం దిగొచ్చింది. ఆర్‌జీ కర్ ఆసుపత్రిలోని ముగ్గురు ఉన్నతాధికారులపై బదిలీ వేటు వేసింది. ఈ మేరకు బెంగాల్ ఆరోగ్య శాఖ కార్యదర్శి ఎన్ఎస్ నిగమ్ ఉత్తర్వులు జారీ చేశారు. వారిని, వివిధ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు బదిలీ చేసినట్లు వెల్లడించారు. దీంతోపాటు ట్రైనీ డాక్టర్ మృతిపై అనుచిత వ్యాఖ్యలు చేసి, బదిలీ అయిన ఆర్జీ కర్ వైద్యకళాశాల మాజీ ప్రిన్సిపల్ డాక్టర్ సందీప్ ఘోష్ ను పదవి నుంచి తొలగిస్తున్నట్లు నిగమ్ వెల్లడించారు. “ట్రైనీ వైద్యురాలి హత్యాచార ఘటనపై జూనియర్ డాక్టర్లు గత కొన్ని రోజులుగా ఆందోళన చేస్తున్నారు. వారి డిమాండ్ల మేరకు పలు చర్యలు తీసుకున్నాం. డాక్టర్లు వైద్యసేవలు కొనసాగించాలని మనవి చేస్తున్నాం. డాక్టర్ల డిమాండ్ల మేరకు ఆసుపత్రిలో భద్రతను కట్టుదిట్టం చేశాం. ప్రస్తుత పరిస్థితి సాధారణ స్థితికి రావాలని కోరుతున్నాం” అని ఎన్ఎస్ నిగమ్ తెలిపారు. ఇక ప్రస్తుతం నేషనల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ గా కొనసాగుతున్న సందీప్ ఘోష్ నియామకాన్ని రాష్ట్ర ఆరోగ్య శాఖ రద్దు చేసింది. ఆయన స్థానంలో ఆర్జీ కర్ ప్రస్తుత ప్రిన్సిపల్ సుహ్రితా పాల్‌ను మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ గా బదిలీ చేసింది. అలాగే ఆమె స్థానంలో ఆర్జీ కర్ ప్రిన్సిపల్ గా మానస్ కుమార్ బంధోపాధ్యాయ నియమితులయ్యారు. దీంతో పాటు ఆర్జీ కర్ ఆసుపత్రి వైస్ ప్రిన్సిపాల్, మెడికల్ సూపరింటెండెంట్ బుల్బుల్ ముఖోపాధ్యాయ స్థానంలో సప్తర్షి ఛటర్జీని నియమించింది. అలాగే ఆర్‌జీకేఎంసీహెచ్ ఔషధ విభాగం అధిపతి అరుణాభ దత్తా చౌధురిని మాల్దా మెడికల్ కళాశాలకు బదిలీ చేస్తూ ఆరోగ్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

## ‘ఉక్రెయిన్’కు శాంతియుత పరిష్కారం

మొదటి పేజీ తరువాయి

పోలండ్, ఉక్రెయిన్ దేశాల పర్యటనకు బయల్దేరేముందు ఆయన ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. పోలండ్ రాజధాని వార్సాకు చేరుకున్న మోదీ శుక్రవారం అక్కడినుంచి ఉక్రెయిన్ రాజధాని కీవ్‌కు రైల్లో వెళ్తారు. 1991లో సోవియెట్ యూనియన్ నుంచి విడిపోయి పూర్తిస్థాయి దేశంగా ఉక్రెయిన్ ఆవిర్భవించాక భారత ప్రధాని అక్కడకు వెళ్లడం ఇదే తొలిసారి. ఉక్రెయిన్‌కు స్నేహితుడిగా, భాగస్వామిగా ఆ ప్రాంతంలో సత్వరం శాంతి, సుస్థిరతలు నెలకొనాలని భారత్ ఆకాంక్షిస్తోందని ప్రధాని పేర్కొన్నారు. మాస్కోలో ఆరు వారాల క్రితం మోదీ పర్యటించడంపై అమెరికా, కొన్ని పాశ్చాత్య దేశాల నుంచి విమర్శలు వచ్చిన నేపథ్యంలో ఉక్రెయిన్ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పర్యటనను అమెరికా కూడా స్వాగతించింది. జెలెన్‌స్కీతో మోదీ విడిగా భేటీ కావడంతో పాటు ప్రతినిధుల బృందం స్థాయిలోనూ చర్చలు జరపనున్నారు.


భాగస్వామ్యం మున్ముందుకు :-

”మధ్య ఐరోపాలో భారత్‌కు పోలెండ్ కీలక ఆర్థిక భాగస్వామి. ద్వైపాక్షిక బంధాలకు ఊపునిచ్చేలా భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు పోలండ్ అధినేతలతో భేటీ అవుతా. ప్రవాస భారతీయులతోనూ ముచ్చటిస్తా. ఆ తర్వాత కీవ్‌కు వెళ్లనున్నా. రెండేళ్లుగా కొనసాగుతున్న ఉక్రెయిన్ వివాదానికి శాంతియుత పరిష్కారంపై జెలెన్‌స్కీతో నా ఆలోచనలు పంచుకునే అవకాశం కోసం ఎదురుచూస్తున్నా” అని మోదీ తెలిపారు. రాబోయే కాలంలో ఆ రెండు దేశాలతో విస్తృత సంబంధాలకు తన పర్యటన ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. భారత ప్రధానుల్లో ఎవరూ గత 45 ఏళ్లలో పోలండ్‌కు వెళ్లలేదు. చివరిసారిగా 1979లో నాటి ప్రధాని మొరార్జీ దేశాయ్ పోలండ్‌ను సందర్శించారు. వార్సాకు చేరుకున్న తర్వాత ‘ఎక్స్’ ద్వారా మోదీ స్పందిస్తూ– తన పర్యటన ఇరు దేశాల ద్వైపాక్షిక స్నేహానికి ఊపుతెచ్చి, ప్రజలకూ లబ్ధి కలిగిస్తుందన్నారు. బసచేసిన హోటల్ వద్ద ప్రవాస భారతీయులు సంప్రదాయబద్ధంగా స్వాగతించడం తననెంతో కదిలించిందని ఆయన పేర్కొన్నారు.

ప్రాధాన్యమున్న పర్యటన ఇది: అమెరికా :-

రష్యాతో భారత్‌కున్న చిరకాల బంధాన్ని తాము అర్థం చేసుకోగలమని, ఉక్రెయిన్‌లో మోదీ పర్యటన ప్రాముఖ్యమున్నదని అమెరికా విదేశీ వ్యవహారాల శాఖ ఉప మంత్రి రిచర్డ్ వర్మ పేర్కొన్నారు. సాధారణ పౌరుల్ని, ఆసుపత్రుల్లో పిల్లల్ని కూడా చంపడం ద్వారా ప్రపంచంలో అస్థిరతకు రష్యా ప్రయత్నిస్తోందని విమర్శించారు.

## జనగణనకు మోక్షం..
## వచ్చే నెల నుంచి జనాభా లెక్కలు షురూ?




న్యూఢిల్లీ, : సెప్టెంబరు నుంచి దేశంలో జనగణన జరపాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తున్నది. ఈ మేరకు ఇద్దరు ప్రభుత్వ ఉన్నతాధికారులు తెలిపారని రాయిటర్స్ న్యూస్ ఏజెన్సీ ఒక కథనంలో పేర్కొన్నది. దేశంలో ప్రతి పదేండ్లకు ఒకసారి జనగణన జరుగుతున్నది. ఈ లెక్కన 2021లో జరగాల్సి ఉన్నప్పటికీ కొవిడ్ మహమ్మారి కారణంగా వాయిదా పడింది. ఆ తర్వాత మహమ్మారి ప్రభావం తగ్గినప్పటికీ జనగణనపై కేంద్రం దృష్టి సారించలేదు. దీంతో ప్రభుత్వంపై అనేక విమర్శలు వచ్చాయి. జనగణన జరగకపోవడం వల్ల ఆర్థిక డాటా, ద్రవ్యోల్బణం, ఉద్యోగాలకు సంబంధించిన సమాచార నాణ్యతపై ప్రభావం పడుతున్నదని పలువురు ఆర్థికవేత్తలు కూడా పేర్కొన్నారు. ఇప్పటివరకు ఈ లెక్కలన్నీ 2011 జనాభా లెక్కల ఆధారంగా చేస్తూ రావడం వల్ల దేశంలో అసలైన పరిస్థితులు ప్రతిబింబించడం లేదని అభిప్రాయపడ్డారు. దీంతో ఎట్టకేలకు వచ్చే నెల నుంచి ఈ ప్రక్రియను ప్రారంభించనున్నట్టు సమాచారం.

18 నెలల పాటు ప్రక్రియ

జనగణన పూర్తి కావడానికి దాదాపు 18 నెలల సమయం పడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. హోంశాఖ ఈ ప్రక్రియకు నేతృత్వం వహించనున్నది. 2026 మార్చిలో ప్రభుత్వ గణాంకాలను వెల్లడించే అవకాశం ఉందని తెలుస్తున్నది. ప్రధానమంత్రి కార్యాలయం తుది అనుమతులు రాగానే జనాభా లెక్కల ప్రక్రియ ప్రారంభం కాబోతున్నట్టు ప్రభుత్వ అధికారులను ఉటంకిస్తూ రాయిటర్స్ పేర్కొన్నది. కాగా, ఇప్పటికే జనాభాలో చైనాను భారత్ దాటిపోయి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా మారిందని గత ఏడాది ఐక్యరాజ్యసమితి నివేదిక పేర్కొన్నది. జనగణనతో ఈ విషయం అధికారికంగా వెల్లడి కానున్నది.

# నా దేశం మారలే



(శుభోదయం న్యూస్) :
నా దేశం మారలే ఆనాడు
నా దేశం మారలే ఈనాడు
స్వతంత్రం లేని నాడు ఆంగ్లులు,
స్వతంత్రం లేని నాడు రజాకార్లు,
దాసుల్ని జేసి దోసిర్రు కష్టాన్ని,
కన్నేసి కనికరించక చీర్చిర్రు స్త్రీల
ఔన్నత్యాన్ని.
నా దేశం మారలే ఆనాడు
నా దేశం మారలే ఈనాడు
స్వతంత్రం వచ్చాక స్వపాలుడు
ఆంగ్లుడాయె,
స్వతంత్రం వచ్చాక స్వపాలుడు
రజాకారుడాయె
ఈనాటికీ పోలె నా దేశాన దారిద్ర్యం
ఈనాటికీ కాపాడుకోలేక పోతున్న నా దేశ
చెల్లెల్ల ఔన్నత్యం.
నా దేశం మారలే ఆనాడు
నా దేశం మారలే ఈనాడు
రాముని గుడి కడితే రాదు రామ రాజ్యం,
రాముడిలా పాలిస్తే వస్తుంది శ్రీరామ
రాజ్యం.
నా భారతమా
నిన్ను కాపాడుకోలేని రాజ్యం రామ
రాజ్యమా?
శ్రీరాముని గుడి కట్టడం రాజ్యమా?
(రచయిత : బిజిలి మధు -హైదరాబాద్)

# చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ క్యాంపస్ లో ఇన్నోవేటివ్ కంప్యూటింగ్ టెక్నాలజీస్ 2024పై అంతర్జాతీయ సదస్సు



హైదరాబాద్, (శుభోదయం న్యూస్) : చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ క్యాంపస్‌లో ఈ డిసెంబర్ 13-14, నాడు మధ్య జరగనున్న ఇన్నోవేటివ్ కంప్యూటింగ్ టెక్నాలజీస్ 2024పై అంతర్జాతీయ సదస్సు జరుగుతున్నట్టు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంవత్సరం కాన్ఫరెన్స్ యొక్క థీమ్ వినూత్న సాంకేతికతలు వీటికే పరిమితం కాకుండా రంగాలలో తాజా పురోగమనాల పైన నిర్వహించబడుతుంది . ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్, డిస్ట్రిబ్యూటెడ్ సిస్టమ్స్, హై పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్, ఆగ్మెంటెడ్ మరియు వర్చువల్ రియాలిటీ, ఇండస్ట్రీ 4.0 మొదలైనవి. విద్వాంసులు, నిపుణులు మరియు పరిశ్రమ నాయకుల కోసం అంతర్దృష్టులను పంచుకోవడానికి, అభివృద్ధి చెందుతున్న రంగాలలో సవాళ్లు మరియు అవకాశాల గురించి మాట్లాడటానికి మరియు ఈ ఉత్తేజకరమైన రంగంలో కొత్త పరిణామాలను పరిశోధించడానికి ఫోరమ్. కాన్ఫరెన్స్ చర్చల ద్వారా సమాచార మార్పిడికి మరియు పరిశోధకులు, అభ్యాసకులు మరియు పరిశ్రమ నిపుణుల మధ్య అభివృద్ధి చెందుతున్న పోకడలను అన్వేషించడానికి ఒక ఫోరమ్‌ను అందిస్తుంది. ఈ కార్యక్రమంలో పరిశ్రమలో సహకారం మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి రూపొందించబడిన కీలక ప్రసంగాలు మరియు పేపర్ ప్రెజెంటేషన్ సెషన్‌లు ఉంటాయి.ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి వి నరసింహులు మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ మరియు టెక్నాలజీల రంగాన్ని అభివృద్ధి చేయడానికి అంకితమైన ఈ అంతర్జాతీయ సమావేశానికి ఆతిథ్యం ఇవ్వడానికి మేము సంతోషిస్తున్నాము. ఈ సదస్సు పాల్గొనేవారికి విజ్ఞానాన్ని పంచుకోవడానికి, ఆలోచనలను పంచుకోవడానికి మరియు భాగస్వామ్యాన్ని నిర్మించడానికి ఒక ప్రత్యేకమైన వేదికను అందిస్తుంది

ఈరోజు పోస్టర్‌ను గ్రాండ్‌గా విడుదల చేశారు. ఓయూ సీఎస్ఈ విభాగం ప్రొఫెసర్ ఎల్‌కే సురేష్ కుమార్, జేఎన్‌టీయూ హైదరాబాద్ ప్రొఫెసర్ క్రాంతి కుమార్, కాన్ఫరెన్స్ జనరల్ చైర్‌లు డాక్టర్ దుగ్యాల రామన్, డాక్టర్ ఎస్. చిన రాము, డాక్టర్ వై. రమాదేవి, డాక్టర్ కె. రాధిక,చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ క్యాంపస్‌లో ఈ డిసెంబర్ 13-14, నాడు మధ్య జరగనున్న ఇన్నోవేటివ్ కంప్యూటింగ్ టెక్నాలజీస్ 2024పై అంతర్జాతీయ సదస్సు జరుగుతున్నట్టు ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సంవత్సరం కాన్ఫరెన్స్ యొక్క థీమ్ వినూత్న సాంకేతికతలు వీటికే పరిమితం కాకుండా రంగాలలో తాజా పురోగమనాల పైన నిర్వహించబడుతుంది . ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్, డిస్ట్రిబ్యూటెడ్ సిస్టమ్స్, హై పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్, ఆగ్మెంటెడ్ మరియు వర్చువల్ రియాలిటీ, ఇండస్ట్రీ 4.0 మొదలైనవి. విద్వాంసులు, నిపుణులు మరియు పరిశ్రమ నాయకుల కోసం అంతర్దృష్టులను పంచుకోవడానికి, అభివృద్ధి చెందుతున్న రంగాలలో సవాళ్లు మరియు అవకాశాల గురించి మాట్లాడటానికి మరియు ఈ ఉత్తేజకరమైన రంగంలో కొత్త పరిణామాలను పరిశోధించడానికి ఫోరమ్. కాన్ఫరెన్స్ చర్చల ద్వారా సమాచార మార్పిడికి మరియు పరిశోధకులు, అభ్యాసకులు మరియు పరిశ్రమ నిపుణుల మధ్య అభివృద్ధి చెందుతున్న పోకడలను అన్వేషించడానికి ఒక ఫోరమ్‌ను అందిస్తుంది. ఈ కార్యక్రమంలో పరిశ్రమలో సహకారం మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి రూపొందించబడిన కీలక ప్రసంగాలు మరియు పేపర్ ప్రెజెంటేషన్ సెషన్‌లు ఉంటాయి.ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి వి నరసింహులు మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ మరియు టెక్నాలజీల రంగాన్ని అభివృద్ధి చేయడానికి అంకితమైన ఈ అంతర్జాతీయ సమావేశానికి ఆతిథ్యం ఇవ్వడానికి మేము సంతోషిస్తున్నాము. ఈ సదస్సు పాల్గొనేవారికి విజ్ఞానాన్ని పంచుకోవడానికి, ఆలోచనలను పంచుకోవడానికి మరియు భాగస్వామ్యాన్ని నిర్మించడానికి ఒక ప్రత్యేకమైన వేదికను అందిస్తుంది. ఈరోజు పోస్టర్‌ను గ్రాండ్‌గా విడుదల చేశారు. ఓయూ సీఎస్ఈ విభాగం ప్రొఫెసర్ ఎల్‌కే సురేష్ కుమార్, జేఎన్‌టీయూ హైదరాబాద్ ప్రొఫెసర్ క్రాంతి కుమార్, కాన్ఫరెన్స్ జనరల్ చైర్‌లు డాక్టర్ దుగ్యాల రామన్, డాక్టర్ ఎస్. చిన రాము, డాక్టర్ వై. రమాదేవి, డాక్టర్ కె. రాధిక, జనరల్ కో-చైర్‌లు డా. ఎం.వేణు గోపాలాచారి, డా.బి.ఇందిర, డా.స్వాత్మరామ్, ప్రచురణ అధ్యక్షులు డా.ఎం.స్వామిదాస్, డా.ప్రభాకర్ కందుకూరి, డా.ఆర్.మదన మోహన, డా.కడియాల రమణ, ప్రచార అధ్యక్షులు డా.ఆర్.రవీందర్ రెడ్డి, మరియు డాక్టర్ జిఎన్‌ఆర్ ప్రసాద్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సదస్సు విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు, విధాన రూపకర్తలు మరియు ఆసక్తిగల విద్యార్థులు సందర్శించవచ్చు. జనరల్ కో-చైర్‌లు డా...ఎం.వేణు గోపాలాచారి, డా.బి.ఇందిర, డా.స్వాత్మరామ్, ప్రచురణ అధ్యక్షులు డా.ఎం.స్వామిదాస్, డా.ప్రభాకర్ కందుకూరి, డా.ఆర్.మదన మోహన, డా.కడియాల రమణ, ప్రచార అధ్యక్షులు డా.ఆర్.రవీందర్ రెడ్డి, మరియు డాక్టర్ జిఎన్‌ఆర్ ప్రసాద్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సదస్సు విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు, విధాన రూపకర్తలు మరియు ఆసక్తిగల విద్యార్థులు

## పాపన్నపేట బంద్ ప్రశాంతం




పాపన్నపేట, (శుభోదయం న్యూస్) : హిందూ ఐక్య సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన పాపన్నపేట మండల బంద్ ప్రశాంతంగా ముగిసింది.బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ ఈబంద్ చేపట్టారు.గురువారం మండల కేంద్రంలోని వ్యాపార సంస్థలను స్వచ్ఛందంగా మూసి ఉంచారు.ప్రైవేటు విద్యాసంస్థలు సెలవు ప్రకటించాయి.హిందూ ఐక్య సంఘాల నాయకులు కార్యకర్తలు మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈసందర్భంగా ఏబీవీపీ మండల అధ్యక్షుడు ప్రవీణ్,బజరంగ్దళ్ మండల అధ్యక్షుడు బోల కృష్ణ లు మాట్లాడుతూ..బంగ్లాదేశ్ లో హిందువులపై మారణకాండ జరుగుతుందని,మారణకాండ,ఆకృత్యాలను నివారించే విధంగా ఆదేశంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు.ఈకార్యక్రమంలో హిందూ ఐక్య సంఘాల నాయకులు చరణ్,భాను, దుర్గాప్రసాద్,శ్రీకాంత్,శ్రీను,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ లోని గన్ పార్క్ నుండి చేపట్టిన భారీ నిరసన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్



రామగుండం, (శుభోదయం న్యూస్) : ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు అతని మెగా కుంభకోణంపై విచారణ జరపాలి ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు




ఆధాని మెగా కుంభకోణం పై విచారణ జరపాలి, సెబీ చైర్మన్ అక్రమాలపై జేపీసీ వేయాలి, సెబీ చైర్మన్ రాజీనామా చేయాలి, దోషులకు చట్టపరంగా శిక్షించాలనే డిమాండ్లతో హైదరాబాద్ లోని గన్ పార్క్ నుండి చేపట్టిన భారీ నిరసన ర్యాలీ లో పాల్గొని అనంతరం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మరియు మంత్రులతో, ఎమ్మెల్యేలతో, ప్రజాప్రతినిధులతో కలిసి ఈ.డి కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తాం

### 11,12 జీవోలు సవరింపజేసి, ప్రభుత్వాన్ని ఒప్పించి 5,600 పిఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేయించి పదోన్నతులు ఇప్పిస్తాం



టేక్మాల్, (శుభోదయం న్యూస్) : టేక్మాల్ మండలంలో మండల శాఖ అధ్యక్షులు అమీరుద్దీన్ ప్రధాన కార్యదర్శి సహదేవ్ నేతృత్వంలో టేక్మాల్ మండలంలో వివిధ పాఠశాలలో మండలంలో పిఆర్టీయూ సభ్యత్వ నమోదు చేపట్టారు. భాగంగా జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సభ్యత్వాన్ని %ూ=ఖ% జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ పి ఆర్ టి యు ప్రాథమిక సభ్యత్వం తీసుకున్నారు. తర్వాత వివిధ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు చేయించారు ఈ సందర్భంగా పిఆర్టియు మెదక్ జిల్లా శాఖ. ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి అమీరుద్దీన్, సహదేవ్ లు మాట్లాడుతూ %ూ+ు% ఉపాధ్యాయుల సమస్యలన్నీ పిఆర్టియు సంఘం పరిష్కరిస్తుందని. గతంలో జటిలమైన ఎన్నో సమస్యలను పిఆర్టియు సంఘం పరిష్కరించిందని, ప్రభుత్వాలను ఒప్పించి మెప్పించి ఫిజికల్ సైన్స్ ఇంగ్లీష్ ఎల్ ఎఫ్ ఎల్ పోస్టులు ఏర్పాటు అయ్యేట్లు కృషి చేసిన సంఘం పిఆర్టియు అని 11,12 జీవోలు సవరింపజేసి నూతనంగా 5,600 ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ పోస్టులను మంజూరు చేయించి పిఎస్ హెచ్ఎంలు పదివేలకు పెంచి డిఎడ్ బిఎడ్ అర్హత కలిగిన అందరికీ పదోన్నతులు ఇప్పించేందుకు కృషి చేస్తున్నామని ఇటీవలే సోమశిల లో జరిగిన పిఆర్టియు రాష్ట్ర కార్యవర్గంలో ప్రథమ తీర్మానం చేశామని పిఎస్ హెచ్ఎం ల గురించి ఇటీవలే జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ప్రతి ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడు ఉండేట్లు ఐదు తరగతులకు ఐదుగురు ఉపాధ్యాయులు ఉండేట్లు పిఆర్టియు సంఘం కృషి చేస్తుందని పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికులు ఉచిత కరెంటు కూడా పిఆర్టియు సంఘం ద్వారానే సాధ్యమైందని సుంకరి కృష్ణ తెలిపారు2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు త్వరలోనే పాత పెన్షన్ వర్తింప జీవో ఇప్పించడం జరుగుతుందని సిపిఎస్ రద్దు కోసం కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సీనియర్ నాయకులు దుర్గయ్య వినోద్ కుమార్, కృష్ణ, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయం చేసే రైతులందరికీ రుణ మాఫీ ఇవ్వాలి...



దోమ, (శుభోదయం న్యూస్) : షరతులు లేకుండా వ్యవసాయం చేస్తున్న ప్రతి రైతుకు రుణ మాఫీ చేయాలని కోరుతు దోమ మండల కేంద్రంలో గురువారం నిరసన కార్యక్రమం జరిగింది. కేటీఆర్ పిలుపు మేరకుదోమ మండల పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా రైతులు పార్టీ నాయకులు పెద్ద యెత్తున పాల్గొని ఎస్బిఐ బ్యాంక్ ముందు రైతులందరికి రుణాలు మాఫీ చేయాలని మాఫీ వచ్చిన రైతుల ఖాతాల్లో బ్యాంకర్లు నగదు జమచేయడం లేదని దోమ మండల సర్పంచుల సంగం అధ్యక్షులు కె. రాజిరెడ్డి ఆరోపించారు. ఎలాంటి షరతులు లేకుండా రేషన్ కార్డ్ ప్రామాణికం కాకుండా రెండు లక్షల ఋణాలు మాఫీ చేయాలని బీ ఆర్ ఎస్ నేతలు మల్లేశం, లక్ష్మయ్య,రాములు, ఆంజనేయులు,లు పేర్కొన్నారు.బ్యాంక్ నుండి రైతులతో బస్టాండ్ దగ్గర ర్యాలీగా వెళ్లి రోడ్ పై రైతులు నేతలు బైట యించారు. అనంతరం సీఎం డీస్టీ బొమ్మను దగ్దం చేశారు.కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్,అన్ని గ్రామాల నాయకులు,రైతులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగరేణి రామగుండం ఆర్ జి -1 జిఎం లలిత్ కుమార్ ను కలిసిన తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు



రామగుండం: (శుభోదయం న్యూస్) : ఈరోజు గౌరవ ఆర్ జి -1 జిఎం లలితకుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘము అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ ఆర్ జి -2 ప్రెసిడెంట్ కమటం సందీప్, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై జిఎం గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది, ప్రధమంగా సింగరేణిలో పని చేస్తున్నా కాంట్రాక్టు కార్మికులకు ఉద్యోగభద్రత, ఆదివారం కూడా పని చేస్తున్నా కాంట్రాక్టు కార్మికులకు డబల్ మాస్టర్ సౌకర్యం, కార్మికుల కుటుంబాలకు వైద్య సౌకర్యం, సింగరేణి లాభాలబాటలో ప్రయాణిస్తున్న తరుణంలో కాంట్రాక్టు కార్మికుని శ్రమ కుడా ఉన్నందున కాంట్రాక్టు కార్మికునికి లాభాల వాటా ఇవ్వాలని అలాగే కాంట్రాక్టర్ల ద్వారా కార్మికులకు పెమెంట్ స్లిప్స్ పని విధానం బట్టి డస్ట్ అలావెన్స్ తో పాటు బెల్ట్ సెక్షన్ లో పని చేస్తున్న కార్మికులకు స్కిల్డ్ వేతనాలు అమలు చేయాలనీ సింగరేణి లో పర్మినెంట్ కార్మికులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న ప్రతి కార్మికునికి సమానమైన డ్రెస్ కోడ్ అమలు చేయాలి, సెక్యూరిటీ విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు హై స్కిల్డ్ వేతనాలతో పాటు కాకి యూనిఫామ్ అందించాలి అలాగే హాస్పిటల్ లో పని చేస్తున్న కాంట్రాక్టు స్టాఫ్ నర్స్, ఆయాలు, స్వీపర్స్, ల్యాబ్ టెక్నిషన్స్ తోపాటు సివిల్ కార్మికులకు కూడా రెస్ట్ సౌకర్యం కల్పించాలి అని తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘము అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ జిఎం గారిని కోరారు, జిఎం గారు సానుకూలంగా స్పందించడం జరిగింది. ఫ్లెక్సీ ప్రింటింగ్ వ్యాపారస్తులను ఆదుకోవాలి,

## ఎన్సీపీ పార్టీ జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్నకుమార్




గోదావరి (శుభోదయం న్యూస్) : గోదావరిఖని పట్టణంలో గోలివాడ ప్రసన్న కుమార్ ఎన్సీపీ పార్టీ జిల్లా అధ్యక్షులు.స్థానిక గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర మాట్లాడుతూ " రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ కక్ష్యా పూరిత రాజకీయాలు చేస్తున్నారని, రామగుండం కార్పోరేషన్ పరిధిలో సుమారు 250 పైచీలుకు ఫ్లెక్సీ బోర్డులను అకారణంగా తీసివేసి సుమారు 200 మంది ఉపాధికి తీవ్ర నష్టం కలిగించడం జరిగిందని, రామగుండం కార్పోరేషన్ లో సుమారు10 ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపులు ఉండగా, వాటి యజమానులు అప్పులు చేసి, బ్యాంకులలో లోన్లు తీసుకొని అనేక మందికి ఉపాధి కల్పిస్తున్నారని, కానీ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అనాలోచిత చర్యల వలన వారి వద్ద పనిచేసే వారికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది, కనీసం షాపులకు కిరాయిలు కట్టలేక పోతున్నారు. బ్యాంకు ఈఎంఐ లు, అప్పులకు వడ్డీలు కట్టలేక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. హైవేలపైన ఫ్లెక్సీ బోర్డులను తొలగించినప్పుడు, హైవేలకు వంద మీటర్ల దూరంలో వైన్స్ షాపులు, బార్ షాపులు ఉండాలనే ఆదేశాలను కూడా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాటించాలని, హైవేలపైన ట్రాఫిక్ సిగ్నల్స్ కూడా ఉండకూడదు, కానీ రామగుండం కార్పోరేషన్ ఏరియాలో ట్రాఫిక్ సిగ్నల్స్ వలన ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి, వైన్స్, బార్ల వలన నిత్యం ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. వాటిని వదిలివేసి ఫ్లెక్సీ బోర్డులను తొలగించడం వలన వాళ్ల బతుకులు ఆగం అయిపోయినాయి, రామగుండం కార్పోరేషన్ కు ప్రతి సంవత్సరం సుమారు నలభై లక్షల రూపాయలు ఆదాయం వచ్చే ఫ్లెక్సీ బోర్డులను తొలగించి కార్పోరేషన్ ఆదాయానికి గండి పడుతుందని, ఫ్లెక్సీ షాపు యజమానులు భయభ్రాంతులను గురవుతున్నారని, వారు అప్పులపాలై ఎవరైనా ఆత్మహత్య చేసుకుంటే, దానికి భాధ్యత ఎమ్మెల్యే వహిస్తాడా? వారి కుటుంబం రోడ్డున పడితే ఆ భాధ్యత ఎమ్మెల్యే తీసుకుంటాడా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మొదటగా హైవేలపైన ఉన్న వైన్స్, బార్లను తొలగించాలని, వంద మీటర్ల దూరంలో ఏర్పాటు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని, తీసివేసిన ఫ్లెక్సీ బోర్డులను వెంటనే ఏర్పాటు చేపించాలని, ఎన్సీపీ పార్టీ ఫ్లెక్సీ షాపు యజమానులకు అండగా ఉంటుందని " ఎన్సీపీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఎన్సీపీ పార్టీ జిల్లా నాయకులు చెన్నూరి నాగరాజు, గుల్లపల్లి రాజ్ కుమార్, కోట శ్రీనివాస్, మహిళా నాయకురాల్లు మామిడిపల్లి రాజేశ్వరి, నూనె కనకలక్ష్మీ, అర్కుటి పద్మ, దేశబత్తుల రజిత, గుంటి విజయలక్ష్మీ, బద్రి లక్ష్మీ, మడిపెల్లి దేవమ్మ, ఇరుకుల్ల లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై మార్కాపురం వెళుతున్న ఎస్సై సైదు బాబును అభినందించి, సన్మానించిన ప్రముఖులు



ప్రకాశం జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్) : సాధారణ బదిలీలలో భాగంగా పామూరులో విధులు నిర్వహిస్తున్న ఎం సైదుబాబు మార్కాపురం బదిలీ అయిన సందర్భంగా పామూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు డోలా శేషాద్రి, ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ కోడిగుంపల నాయబ్ రసూల్, ఎర్ర గొర్ల రమేష్ పలువురు టిడిపి నాయకులతో కలిసి సైదు బాబుని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచి, పేదలకు సత్వర న్యాయం చేసిన సైదు బాబు అభినందనీయుడని భవిష్యత్తులో ఉద్యోగరీత్యా ఉన్నత పదవిలో ఉండాలని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు.

## నేడు గ్రామాలలో గ్రామసభలు

నల్లచెరువు (శుభోదయం న్యూస్) : నేడు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఏ.పీ.ఓ మంజుల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.2024-25 ఆర్థిక సంవత్సరంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కొత్త పనుల ఎంపిక, పంచాయతీరాజ్ అభివృద్ధి పనుల పైన ఈ గ్రామసభలు జరుగుతాయన్నారు.ఈ గ్రామ సభలకు మండల అధికారులలో ఒకరు స్పెషల్ ఆఫీసర్ గా హాజరవుతారన్నారు. గ్రామ సభలో గ్రామ ప్రజలందరూ పాల్గొని 2024 25 ఆర్థిక సంవత్సరానికి గాను మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను ఎంపిక చేయాలని కోరారు.

## నేడు గ్రామాలలో ఎమ్మెల్యే పర్యటన



నల్లచెరువు, (శుభోదయం న్యూస్ ) : మండల పరిధిలోని పంతుల చెరువు ఇందుకూరుపల్లి గ్రామాలలో శుక్రవారం కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పర్యటించినట్లు మండల ఎంపీడీవో శకుంతల గురువారం ఒక పట్టణంలో పేర్కొన్నారు. మొదట ఇందుకూరుపల్లి గ్రామంలో అవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని పరిశీలిస్తారన్నారు. అనంతరం పంతల చెరువు గ్రామంలో నిర్వహించు గ్రామ సభకు హాజరవుతారని తెలిపారు.

### కేసీఆర్ పాలనలో రైతు ముఖంలో అనందం...

# కాంగ్రెస్ పాలనలో కన్నీళ్లు



గోదావరి (శుభోదయం న్యూస్) : తెలంగాణ రైతంగాన్ని దగా చేసింది రెవంత్ సర్కార్ వంద శాతం రుణమాఫీ జరిగేదాకా వదిలేది లేదు రామగుండం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఎన్నికల్లో తెలంగాణ రైతంగానికి వంద శాతం 2 లక్షల రుణమాఫీ చేస్తాన ని హామి ఇచ్చిన రెవంత్ రెడ్డి సర్కార్ 40 శాతం మంది మాత్రమే రుణమాఫి చేసి రైతంగాన్ని దగా మ్షెసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామిని నేరవేర్చేదాకా వదిలేదిలేదని రామగుండం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ జిల్లా



అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు ఎలాంటి అంక్షాలు లేకుండా రైతులకు 2 లక్షల రుణమాఫీ కోసం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ రైతు ధర్నా కార్యక్రమాన్ని మాజీ శాసనసభ్యులు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కోరుకంటి చందర్ చెపట్టారు. ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసారు. అనంతరం అయన మాట్లాడుతూ...ఆయన మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు 40 శాతం మాత్రమే రుణమాఫీ చేసి రైతులను మ్షెసం చేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ఒక మాట... ఎన్నికలు అయ్యాకా మరో మాట... ఓడ దాటే వరకు ఓడ మల్లన్న... ఓడ దాటినా తర్వాత బోడ మల్లన్న అన్న చందంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. తొలి సిఎం కేసీఆర్ పాలనలో రైతుల ముఖాల్లో అనందం నిండితే రెవంత్ రెడ్డి ప్రభుత్వం లో రైతులకు కన్నీరు మిగిలిందన్నారు. కేసీఆర్ పాలనంతా రైతు సంక్షేమం అభివృద్ధి సాగిందన్నారు. తెలంగాణ ప్రాంత రైతులందరు సిఎం రెవంత్ రెడ్డి పై కన్నెర్ర చేసారని రుణమాఫీలో ఇంకా జ్యాపం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి నాయకులకు తగిన బుద్ది చెప్పేందుకు రైతులు సిద్దంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. రైతుల పక్షాన పోరాటం చేయాడానికి తొలి సిఎం కేసీఆర్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు కోట్లాడుతున్నరని రైతు రుణమాఫీ అమలు అయ్యేదాక బిఆర్ఎస్ పార్టీ పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పటీసీ ఆముల నారాయణ బాదె అంజలి గాధం విజయ కల్వచర్ల కృష్ణ వేణీ నాయకులు జె.వి రాజు నారాయణదాసు మారుతి రాకం వేణు మేడి సదయ్య చల్లగురుగుల మెగిళి పిల్లి రమేష్బోడ్డుపల్లి శ్రీనివాస్ నూతి తిరుపతి అల్లం రాజన్న ధరని రాజేష్ చెలకలపల్లి శ్రీనివాస్ బోడ్డు రవీందర్ అచ్చే వేణు ఆడప శ్రీనివాస్ మేతుకు దేవరాజ్ నీరటీ శ్రీనివాస్ జిట్టవేనీ ప్రశాంత్ కుమార్ చింటూ ఇరుగురాళ్ల శ్రావన్ ముద్దసాని సంధ్యా రెడ్డి తోకల రమేష్ సట్టు శ్రీనివాస్ కొల సంతోటష్ కిరణ్ జీ పాలడుగుల కనకరాజ్ ఆవునూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీఐ హ్యుమన్ రైట్స్ స్టేట్ చీఫ్ హెడ్గా వినోద్ కుమార్ ఎన్నిక




టేక్మాల్ (శుభోదయం న్యూస్): ఆర్టీఐ హ్యుమన్ రైట్స్ అసోసియోషన్ అల్ ఇండియా, తెలంగాణ స్టేట్ చీప్ ప్లబిక్ సిటీ హెడ్గా తమ్మలి వినోద్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాల్లో అన్ని పత్రాలు సరిగ్గా ఉండి న్యాయ పరమైన సమస్యలుంటే, అధికారులు ఇబ్బందులు పెడితే బాదితులు సెల్ఫ్ డిక్లరేషన్ పూర్తి %ఱఱ% చేసి ఇస్తే వారి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఇప్పటి వరకు 210 మంది బాదితులకు సేవలు అందించడం జరిగిందన్నారు. వీరు భారతీయుడు అనే వాట్సప్ గ్రూప్ ద్వారా అందరికి అందుబాటులో ఉంటానన్నారు. భారతదేశంలో ఏప్రాంతం వారైనా సరే సలహాలు, సూచనలు ఇస్తూ వారికి సేవ కార్యక్రమాలు చేస్తామన్నారు.

## నూతనంగా నియమితులైన ఎమ్మార్వో మరియు సిఐ ని కలిసిన టిడిపి నాయకులు



యాడికి (శుభోదయం న్యూస్) : మండల కేంద్రంలో నూతనంగా నియమితులైన సీఐ ఈరన్న, తహసిల్దార్ ప్రతాపరెడ్డి ని యాడికి మండల టీడీపీ నాయకులు,జేసి అభిమానులు మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఈరన్న మాట్లాడుతూ మండలంలో ఎలాంటి సమస్యలున్న శాంతియుతంగా పరిష్కరించుకోవాలని,అందరూ అన్నివిధాలా బాగుండాలి అని, శాంతి భద్రతల విషయంలో కలసికట్టుగా పనిచేద్దాం అని ఆయన తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో నూతన తహసీల్దార్ ప్రతాప్ రెడ్డి ని యాడికి మండల టీడీపీ నాయకులు,జేసి అభిమానులు మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో ఎలాంటి రెవిన్యూ సమస్యలున్న ,అవి ఖచ్చితమైనవి ఐతే వెంటనే పరిష్కరిస్తానని,అలాగే మంచి సమాజం కోసం అందరం కలసి కట్టుగా పని చేద్దామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు కుల శేఖర్ నాయుడు,రవి కుమార్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ వెలిగండ్ల ఆది నారాయణ, బీసీ సెల్ ప్రెసిడెంట్ తిరంపురం నీలకంఠ,గన్నే రమేష్, సుభహన్ ,మాయకుంట్ల నారాయణ స్వామి,వెంకట స్వామి,పాండు,రవి, రఘు రాముడు,రహంతుల్లా,కేశవ్,చందు, ఫిరోజ్, వంకం రాజు,లక్ష్మణ్ నాయక్,కరీం,రాజబాబు,తిరు,కుమార్, కార్తీక్,రాజశేఖర్,నరేష్, శివకోటీ పాల్గొన్నారు...

# వృద్ధుడి మృతి దేహం లభ్యం




నల్లచెరువు ( శుభోదయం ):మండల పరిధిలోని పాత రైల్వే స్టేషన్ పరిధిలో గురువారం ఉదయం ఓ వృద్ధుడి మృతదేహం లభమైనట్లు మండల కే.ఎం.లింగన్న తెలిపారు. వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని గొర్లవాండ్లపల్లికి చెందిన రొద్దం సూర్యనారాయణ రెడ్డి (65) గతంలో రెండు నెలల క్రితం ఇంటి నుండి వెళ్లిపోయాడు. అప్పట్లో సూర్యనారాయణ రెడ్డి బంధువుల ఫిర్యాదు మేరకు మండల కేంద్రం నల్లచెరువు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. గురువారం ఉదయం మండల పరిధిలోని పాత రైల్వే స్టేషన్ శివారులలో వృద్ధుడి మృతదేహం ఉందని పోలీసులకు సమాచారం అందింది.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి రెండు నెలల క్రితం కనబడుటలేదని కేసు నమోదైన సూర్యనారాయణ రెడ్డి మృతదేహంగా గుర్తించారు.దీంతో ఎట్టకేలకు రెండు నెలల కనపడకుండా పోయిన సూర్యనారాయణ రెడ్డి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి కుమారుడు రాజశేఖర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతికి గల కారణాలను దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఫార్మా కంపెనీలో గాయపడి చికిత్స పొందుతున్న క్షతగాత్రులను

### పరామర్శించిన రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్



అచ్యుతాపురం మండలంలో (శుభోదయం న్యూస్) : గల ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్) లో ఎసెన్షియా (అడ్వాన్స్డ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్) కంపెనీలో బుధవారం రియాక్టర్ పేలిన ఘటనలో తీవ్రంగా గాయపడ్డ వారిని స్థానికంగా ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధితులను రాష్ట్ర కార్యదర్శి, యలమంచిలి నియోజకవర్గ పరిశీలకులు బోండా జగన్నాధం (జగన్) పరామర్శించారు.ఈ సందర్భంగా



ఆయన క్షతగాత్రులతో మాట్లాడుతూ పేలుడికి గల సంబంధిత వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాస్పిటల్ వైద్యులు తో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు రాజన్ రాజ్, అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, బొడ్డ సన్యాసి, జాన్ రమేష్, కళ్యాణ్ చక్రవర్తి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## యానాది హక్కులపై రాష్ట్ర టిడిపి అడ్వకేట్ నోటరీ తిరువీధులశంకర్ ప్రసాద్



బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్) ఆగస్టు 22 : బాపట్ల జిల్లా ఎమ్మెల్యే అరవింద బాబు ను సన్మానించిన తిరువీధుల శంకర్ప్రసాద్ ఈరోజు నరసరావుపేట లో ఎమ్మెల్యే అరవింద బాబు గారి స్వగృహం లో ఆయనను ను మర్యాద పూర్వకంగా గురువారం నాడు యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మరియు టీడీపీ రాష్ట్ర నాయకులు తిరువీధుల శంకర్ ప్రసాద్ అడ్వకేట్ మరియు నోటరీ కలిసి మర్యాద పూర్వకంగా కలసి శాలువా తో సన్మానించడం జరిగిందిమ్మెల్యే గారిని కోటప్పకొండ లో యానాది ప్రజలు శివరాత్రి పండగలు చేషూకొనుటకు 40సెంట్స్ స్థలమును గవర్నమెంట్ వారు ఇవ్వగ మా యానాదిఅన్నదానసత్రం కమిటీ వారు సొతంగా 2రూమ్స్ వెచ్చినారు కానీ శివరాత్రి రోజు చాలా ఇబ్బంది గా వున్నది కావున తమరు మ్మెల్యే ఫండ్స్ ఎంపీ పండ్స్%ర్%సబ్ ప్లేన్ నిధుల నుండి గవర్నమెంట్ దొర ఫండ్స్ ఇప్పిచాలని మేము యానాది కమ్యూనిటీ హాల్ నిర్మిచుకుటం అడగటం జరిగినదిమ్మెల్యే గారు సానుకూలంగా స్పంధిచిసుమారు ఎంత ఖర్చు అవుతుందో ఇస్టమేషన్ వేయించుకొని రమ్మన్నారు.

### నిరుద్యోగ యువతీ యువకులు మీ భవితను మార్చుకోండి....

## గ్రామీణ అభివృద్ధి శిక్షణ సంస్థ డైరెక్టర్ జీఎస్ఆర్ కృష్ణ




దోమ, (శుభోదయం న్యూస్) : దోమ మండల కేంద్రంలో యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ ఆధ్వర్యంలో స్వర్ణ భారతి ట్రస్ట్ ముచ్చింతల్ నందు 19 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల లోపు నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ కోర్సులలో శిక్షణ నిమిత్తం అంగన్వాడి సిబ్బందికి,ఆశ వర్కర్లకు, మహిళా సంఘాలకు,వివో అధ్యక్షులకు, సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. శిక్షణ సమయం నందు అభ్యర్థులకు మంచి భోజనం,వసతి,దుస్తువులు శిక్షణానంతరం మినిస్ట్రీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ వారిచే సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందనీ మండలంలోని ఉన్నటువంటి నిరుద్యోగ యువతీ యువకులు మీకు నచ్చిన కోర్సుల్లో చేరి మీ యొక్క బంగారు భవిష్యత్తు కొరకై శిక్షణను పూర్తి చేసుకువలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో మహేష్ బాబు, డాక్టర్ రజిత,సిహెచ్ఓ విజయలక్ష్మి, హెచ్ఈఒ ప్రభు లింగం, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది ఏపిఎం సురేష్,జ్యోతి,అమృత, రాదారెడ్డి,అకౌంటెంట్ మంజుల,సీసీలు పాల్గొన్నారు.

## ఎన్ .జి.ఓ బిల్డింగ్ శంకుస్థాపన ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ రాజు



బాపట్ల పట్టణం, (శుభోదయంన్యూస్) ఆగస్టు 22: బాపట్ల పట్టణం పాత బస్టాండ్ వద్ద ఎన్ .జి.ఓ బిల్డింగ్ శంకుస్థాపన ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొని శంకుస్థాపన చేసిన బాపట్ల శాసనసభ్యులు శ్రీ వేగశన నరేంద్ర వర్మ రాజు ఈ కార్యక్రమంలో ఎన్.జి.ఓ స్టేట్ అధ్యక్షులుఉద్యోగులు జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు మరియు ప్రజా సేవకులుతెలుగుదేశం జనసేన బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఒక చెట్టు నాటండి - కాపాడండి




దోమ, (శుభోదయం న్యూస్) : దోమ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద కార్యక్రమంలో భాగంగా పంచాయతీరాజ్ సిబ్బంది, వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది సమక్షంలో చెట్లు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు ఒక చెట్టు నాటి ఆ చెట్టును కాపాడే విధంగా ముందుకు వెళ్లాలని చెట్టు మనకు జీవనాధారంగా ఎంతో మేలు చేస్తున్నాయని ప్రతి చెట్టు మన తల్లితో సమానంగా చూడాలని ఎంపీడీవో హెచ్. మహేష్ బాబు అన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రజిత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విజయలక్ష్మి , ఎంపిఓ సోమలింగం, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ప్రభులింగం, ఏపీవో దస్తయ్య, దోమ గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్,టిఏలు బాలయ్య, శ్రీనివాస్, వీరేంద్రబాబు, బాలమని, నారాయణరెడ్డి, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు,ఫీల్డ్ అసిస్టెంట్ లు వారి వారి గ్రామాలలో పాల్గొని చెట్లు నాటారు.

# కార్యకర్తలు తరలి రండి



తనకల్లు ( శుభోదయం న్యూస్): కదిరి పట్టణంలో శుక్రవారం 23-08-2024 న ఉదయం 9:30 గంటలకు, నల్లచెరువు మండలం పంతలచేరువు గ్రామంలో ఎన్ ఆర్ జి ఎస్ వారి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని 10:30 గంటలకి గ్రామ సభ లో పాల్గొంటారు.తరువాత 11 :30 గంటలకు తనకల్లు ఎం ఆర్ సి బిల్డింగ్ ప్రాంగణంలో గ్రామ సభ లో పాల్గొంటారు.మధ్యాహ్నం 02:30 గాండ్లపెంట మండల ఎంపిడివో ఆఫీస్ నందు గ్రామ సభ లోకదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొంటారు.కావున ఎన్డీయే కూటమి నాయకులు కార్యకర్తలు, అభిమానులు, అన్ని అనుబంధ విభాగాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని సభను విజయవంతం చేయాలని మండల కన్వీనర్ రెడ్డి శివశేఖర్ రెడ్డి తెలిపారు.

## మృతి చెందిన వైసీపీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన సి.ఈ.సి సభ్యులు శ్రీనివాసరెడ్డి



తనకల్లు, (శుభోదయం న్యూస్) : కదిరిలోని నిజాంవల్లి కాలనీ నందు, నల్లచెరువు మండలం, ఉబిచర్ల గ్రామం, గొర్లవాండ్లపల్లికి చెందిన వైసిపి కార్యకర్త అన్వర్ గారు మరణించిన విషయం తెలుసుకున్న వైసిపి రాష్ట్ర సి.ఈ.సి సభ్యులు పూల శ్రీనివాస్ రెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించి, మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తరాలు మారినా అభిమానుల గుండెల్లో అన్నయ్య మెగాస్టార్ చిరంజీవి స్థానం పదిలంగా ఉంటుంది

### అఖిల భారత చిరంజీవి యువత

### కదిరి నియోజకవర్గం అధ్యక్షులు లక్ష్మణ కుటాల



తనకల్లు, (శుభోదయం న్యూస్) :అఖిల భారత చిరంజీవి యువత , రాష్ట్ర రామ్ చరణ్ యువశక్తి అన్నయ్య పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి గారి పుట్టిన రోజు సెలబ్రేషన్స్ కదిరి పట్టణం రాధికా ధియేటర్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది.అఖిల భారత చిరంజీవి యువత కదిరి నియోజకవర్గం అధ్యక్షులు లక్ష్మణ కుటాల మాట్లాడుతూ " కోట్లాది మంది అభిమానుల ఆరాధ్య దైవం మెగాస్టార్ చిరంజీవి గారు నిండు నూరేళ్ళు ఆయు ఆరోగ్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా ఆ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి



ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కదిరి మెగా అభిమానుల తరపున పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.తరాలు మారినా అభిమానుల గుండెల్లో ఆయన స్థానం మారదు. కరోనా సమయంలో ఆక్సిజన్ అందక ఎవరూ ఇబ్బంది పడకూడదు అంటూ చిరంజీవి చారిటబుల్ ట్రస్టు ద్వారా ప్రాణ వాయును అందించిన ఆపద్బాంధవుడు.2002 లో సినీ చరిత్రలో రికార్డులు బద్దులు కొట్టిన ఇంద్ర అభిమానుల కోసం రీరిలీజ్ చేసినందుకు వైజయంతి మూవీస్ అశ్వనీదత్ గారికి మెగా అభిమానుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.మెగా సెలబ్రేషన్స్ లో రామ్ చరణ్ యువ ఫౌండేషన్ అధ్యక్షులు మనోహర్ , రాష్ట్ర రామ్ చరణ్ యువ శక్తి సభ్యులు చక్రధర్ బాబు,రాజేంద్ర ప్రసాద్, మహేష్ ,అరవింద్,సోము,చిన్నా,వెంకటేష్ , చిన్నా రెడ్డి, అజయ్,కార్తిక్,సాయి, తదితర మెగా అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా 7న్యూస్ తెలుగు ఛానల్ వార్షికోత్సవ వేడుకలు



(శుభోదయం న్యూస్) : స్టేట్ బ్యూరో:ఘనంగా 7న్యూస్ తెలుగు ఛానల్ వార్షికోత్సవ వేడుకలు గుడివాడ శాంతి వృద్ధాశ్రమం లో వార్షికోత్సవ సందర్భంగా వృద్ధులకు భోజన కార్యక్రమం చీరలు మరియు



పళ్ళ పంపిణీ నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మన గుడివాడ టిడిపి నాయకులు గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం అభివృద్ధి కమిటీ సభ్యులు తులసి బాబు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బేతాళ శరత్ బాబు పాల్గొన్నారు ....టిడిపి సీనియర్ నాయకులు కొడాలి రామరాజు టిడిపి యువసేన సభ్యులు పంచకర్ల మహేష్ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పలువురు మీడియా మిత్రులు, సీనియర్ జర్నలిస్టు విజయ్ ప్రసాద్ బాబు సెవెన్ న్యూస్ తెలుగు ఛానల్ సిబ్బంది బంధువులు మిత్రులు మరియు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు ....

## మానవ అక్రమ రవాణా నేరం...



పరిగి, (శుభోదయం న్యూస్) : మానవ అక్రమ రవాణ చట్టరీత్యా నేరమని, ఎవ్వరైనా ఆకతాయిలు వేధించిన , అనుమానితులుగా కనిపించినా వెంటనే డయల్ 100కు కాల్ చేసి సమాచారం అందించాలని పరిగి ఎస్సై సంతోష్ కుమార్ అన్నారు. గురువారం పరిగి మండల పరిధిలోని నస్కల్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు.....అక్రమ రవాణా అనేది చాలా నేరమని ఎవ్వరూ కూడా ఎవ్వరినీ నమ్మొద్దన్నారు. నమ్మి మోసపోయేవాల్లె ఎక్కువ ఉంటారని అదికూడా అక్రమ రవాణా గా మారుతుందన్నారు. నమ్మించి బయటికి తీసుకెళ్ళి మోసం చేసి వదిలిపెట్టడం కూడా అక్రమ రవాణ గా పరిగణిస్తారని పేర్కొన్నారు. బ్రతుకుతెరువు కోసం మోసపూరిత మాటలు చెప్పి బయటికి తీసుకెళ్ళి శ్రమ దోపిడీ, శారీరిక దోపిడీ చేయడం అక్రమం అన్నారు. వ్యక్తులను బెదిరించి పని చేయించడం, బలవంతంగా పని చేయించడం కూడా చట్ట రీత్యా నేరమని సూచించారు. అబద్ధాలు చెప్పి మాయ మాటలు చెప్తూ పిల్లలను, మహిళను, వ్యక్తులను అవహరించటం వంటి అంశాలు అక్రమ రవాణా కొరకు ప్రేరేపించటంలో భాగం అవుతుందని ఇది కూడా చట్ట ప్రకారం నేరమని తెలిపారు. ఎక్కడైనా అక్రమ రవాణా జరుగుతున్న సమయంలో వెంటనే పోలీసులకు 100 నంబర్ కు కాల్ చేయాలని సూచించారు. అదే విధంగా గ్రామంలో బాల్య వివాహాలు జరుగుతున్న సమాచారాన్ని , బాల కార్మికులుగా పని చేస్తున్నట్లు తమ దృష్టికి వస్తె వెంటనే 1098 నంబర్ కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. విద్యార్థులు లక్ష్యం ఏర్పాటు చేసుకుని కష్టపడి చదవాలని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను గౌరవిస్తూ క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన అంకిత స్వచ్ఛంద సంస్థ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అంకిత స్వచ్ఛంధ సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, ఏ హెచ్ టీ యూ హెడ్ కానిస్టేబుల్ అలీ మొద్దీన్, పాఠశాల ప్రిన్సిపాల్ సాఫియా సుల్తానా, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



తనకల్లు ( శుభోదయం న్యూస్): ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వర విశ్వవిద్యాలయం నిర్మల సిస్టర్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా 50 సంవత్సరాల నుండి సంస్థలో పనిచేస్తున్న హిందూపురం డివిజన్ ప్రధాన సంచాలకులు సుగంధ దీదీ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్షాబంధన్ యొక్క ప్రాముఖ్యతను గురించి భక్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి సంస్థ నిర్వాహకురాలు నిర్మల సిస్టర్ గారు, హిందూపురం డివిజన్ ప్రధాన సంచాలకులు సుగంధ దీదీ గారు, కమల అక్క గారు, మౌనిక గారు మరియు భక్తాదులు పాల్గొన్నారు.

## వివాహ రిసెప్షన్ లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



తనకల్లు (శుభోదయం న్యూస్): కదిరి పివిఆర్ గ్రాండ్ నందు ఓడిసి మండలం, వుంట్లవారిపల్లి వాస్తవ్యులు కుర్లి రాజగోపాల్ రెడ్డి కుమార్తె స్పందన మరియు చి. ఇంద్రసేన రెడ్డి వివాహ రిసెప్షన్ లో కదిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ పి వి సిద్ధారెడ్డి పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు. మాజీ శాసనసభ్యులు గారితో పాటు స్థానిక నాయకులు మరియు కార్యకర్తలుపాల్గొన్నారు.

## కొణిదెల శివశంకర వరప్రసాద్ చిరంజీవికి భారతరత్న ఇవ్వాలి

### చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన ఆళ్ల హరి



గుంటూరు: (శుభోదయం న్యూస్) : తెలుగు సినీరంగంలోకి ఎలాంటి నేపథ్యం లేకుండా ప్రవేశించి క్రమశిక్షణ , పట్టుదలతో ప్రతీక్షణం కష్టపడుతూ స్వయంకృషితో ఉన్నత శిఖరాలు అందుకున్న పద్మభూషణ్ , పద్మవిభూషణ్ , రఘుపతి వెంకయ్యానాయుడు అవార్డుల గ్రహీత మెగాస్టార్ చిరంజీవి కళారంగానికి , సమాజానికి చేసిన , చేస్తున్న సేవలను దృష్టిలో పెట్టుకొని దేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న అవార్డ్ ఇవ్వాలని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి కేంద్రాన్ని కోరారు. గురువారం చిరంజీవి



జన్మదినాన్ని పురస్కరించుకుని నగరంలో పలు సేవా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. తొలుత చుట్టుగుంట సెంటర్లోని కళాభారతి అంధుల పాఠశాలలో విద్యార్థులతో కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. తరువాత లాలుపురం జనసేన నాయకుడు కాటూరి శ్రీనివాసరావు మాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన కార్యక్రమంలో పాల్గొని రక్తదాతలకు బహుమతులను అందచేశారు. అనంతరం సుగాలి కాలనీలో రెల్లి సంఘ నేత ఉదయ్ కుమార్ , కేతావత్ పవన్ కల్యాణ్ ల ఆధ్వర్యంలో చేపట్టిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ నడకలోనూ నాట్యం చేయగల నటరాజుడు చిరంజీవి అంటూ కొనియాడారు. తన అసమాన నటనతో , తనకు మాత్రమే సొంతమైన డాన్సులతో , ఫైట్లతో కోట్లాదిమంది ప్రజల హృదయాలను కొల్లగొట్టిన నటుడు చిరంజీవన్నారు. తెలుగువాడి ఖ్యాతిని , కీర్తిని ఖండాంతరాలను దాటించిన ఒకేఒక నటుడు చిరంజీవి అంటూ కొనియాడారు. చిరంజీవికి పోటీ చిరంజీవి తప్పా ఇంకొకరు లేరని , దక్షిణ భారత సినీ రంగంలో ఒకటి నుంచి పది స్థానాలూ చిరంజీవివేన్నారు. అభిమానులను రక్తదానం , నేత్రదానం వంటి సేవారంగం వైపు మళ్లించి వారిని సేవాతాత్పరులుగా తీర్చిదిద్దిన ఏకైక నటుడు చిరంజీవి అన్నారు. ఈ కార్యక్రమాల్లో వీర మహిళలు రామిశెట్టి ధరణి , కసుకుర్తి అరుణ , బండారు రవీంద్ర , నాజర్ వలి , సోమి ఉదయ్ , సంజయ్ , గోపిశెట్టి రాజశేఖర్ , గాలం వెంకటేశ్వర్లు , మెహబూబ్ బాషా , రఫీ , చింతకాయల వెంకట సాయి , కోలా మల్లి , నరసింహ , బత్తిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పీర్ల సావిడి పునర్నిర్మాణం కోసం 25000 ఆర్థిక సహాయం అందజేసిన డీకే బాబు



తనకల్లు, (శుభోదయం న్యూస్): తలుపుల మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ అయినటువంటి డీ.కే.బాబు ఎగువపేట పీర్ల సావిడి పునర్నిర్మాణం కోసం 25000 రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగినది, ఎగువ పేటకు చెందిన షర్ఫుద్దీన్ మరియు ఎగువ పేట పీర్ల సావిడి కార్యనిర్వాహకులు అయినటువంటి బాదుల్లా పీర్ల సావిడి నిర్మాణానికి ఆర్థిక సహాయం చేయాలని కోరిన వెంటనే 25000 రూపాయల ఆర్థిక సహాయం చేసిన తలుపుల మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ డీకే బాబు, అలాగే ఎగువపేట ప్రజలందరికీ ఎల్లవేళలా తన వంతు తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో తలుపుల మేజర్ పంచాయతీ వార్డు మెంబర్లు మరియు నాయకులు పాల్గొనడం జరిగింది.

## మెగాస్టార్ ను భారతరత్నతో సత్కరించాలి జనసేన సమన్వయ కర్త బొర్రా వెంకట అప్పారావు



రాజుపాలెం, (శుభోదయం న్యూస్): పల్నాడు జిల్లా,సత్తెనపల్లి నియోజకవర్గంలో పద్మ విభూషణ్,మెగాస్టార్ కొణిదెల చిరంజీవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన జనసేన పార్టీ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు.చిరంజీవి జన్మదిన వేడుకలను మొదటిగా కోళ్ళూరు ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకంతో ప్రారంభించారు. అనంతరం ధూళిపాళ్ల జనసేన పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్,కందుల వారి పాలెం గ్రామంలో సత్తెనపల్లి రూరల్ మండలం చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బిట్రగుంట కృష్ణ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ మహిళలు, వృద్ధులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగినది. సత్తెనపల్లి పట్టణంలోని మొల్లమాంబ వృద్ధాశ్రమంలో కేక్ కటింగ్, వృద్ధులకు అన్నదాన కార్యక్రమం, పరివర్తన దివ్యాంగుల ఆశ్రమంలో విద్యార్థులతో కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.ఈ సందర్భంగా బొర్రా వెంకట అప్పారావు మాట్లాడుతూ మా దైవం మెగాస్టార్ పద్మ విభూషణ్ చిరంజీవి, ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని, రాజకీయంగా కూడా అన్ని వర్గాలకు అవకాశం ఇచ్చిన ఏకైక నాయకుడు అని కొనియాడారు. చిరంజీవి బాటలోనే పవన్ కళ్యాణ్, ప్రజలకు మంచి చేసే అవకాశం ఉపముఖ్యమంత్రి రూపంలో వచ్చిందని దానికి చాలా సంతోషంగా ఉందన్నారు,పవన్ ఇంకా ఉన్నతమైన స్థాయికి ఎదగాలని అన్నారు. ఊహ



తెలిసినప్పటి నుండి చిరంజీవి పేదలకు,దివ్యాంగులు,అణగారిన వర్గాల ప్రజలకు సహాయం చేయమని చెప్పేవారని, చిరంజీవి అభిమానిగా ఉండటం గర్వకారణం అని, ఒక స్ఫూర్తి ప్రదాత, యువతకు ఆదర్శమని కొనియాడారు. ఎవరి సహకారాలు లేకుండా స్వయంకృషితో అంచలంచలేదు పైకి వచ్చిన వ్యక్తి , చిరంజీవిని భారతరత్నతో సత్కరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అనిల్, ఏడోవడు కౌన్సిలర్ రంగశెట్టి సుమన్, ప్రోగ్రాం కమిటీ సభ్యులు బత్తుల కేశవ, సత్తెనపల్లి రూరల్ మండల అధ్యక్షులు నాదెండ్ల నాగేశ్వరరావు, స్టేట్ ఎస్సీ నాయకులు చిలకాపూర్ణ, షేక్ ఖాసిం, సిసింద్రీ, షేక్ గౌస్, అద్దేపల్లి రామారావు, జలసూత్రపు మణికంఠ, బిట్రగుంట కృష్ణ, పానుగంటి రామకృష్ణ, బండి వర్ధన్, షేక్ రఫీ, రామిశెట్టి శ్రీను, మాదం శ్రీను, చిట్యాలు, రామిశెట్టి సందీప్, రాము,సెంబేటి నాగరాజు, రాజుపాలెం మండలంఉపాధ్యక్షుడు కేదారి రమేష్, కంచేటి అప్పారావు, మొక్కపాడు శ్రీను, మెగా అభిమానులు జనసైనికులు పాల్గొన్నారు.

## ఏపీలో అక్టోబర్ 1 నుంచి కొత్త మద్యం పాలసీ మంత్రి కొల్లు రవీంద్ర



విశాఖపట్నం (శుభోదయం న్యూస్ )స్టేట్ బ్యూరో : అక్టోబర్ 1 నుంచి కొత్త మద్యం పాలసీ తీసుకొస్తామని మంత్రి కొల్లు రవీంద్ర ప్రకటించారు. సింహాద్రి అప్పన్నను దర్శించుకున్నారు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర. ఈ సందర్భంగా ఆలయ ఈవో, అధికారులు..కొల్లు రవీంద్రకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కొల్లు రవీంద్ర మాట్లాడుతూ..సింహాద్రి అప్పన్న ఎంతో మహిమన్వితం కలిగిన దేవుడు అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలంతా సుఖషాంతులతో ఉండాలని కోరుకోవడం జరిగిందని చెప్పారు. గత ఐదు సంవత్సరాల వై. సి. పి. పాలనలో ప్రజలు ఎంత ఇబ్బంది పడ్డారో చూసాము..ప్రజల కోరిక మేరకు సంక్షేమ పథకాలు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ముందుకొచ్చారన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఐదు సంవత్సరాలలో అన్ని వర్గాలు ఇబ్బంది పడ్డారు..పరిశ్రమలు రాకుండా అడ్డుకున్నారన్నారు. ఉన్న పరిశ్రమల్ని మూసేశారు..ఆరోజు చంద్రబాబు పిలుపు మేరకు ఇన్వెస్ట్ మెంట్ పెట్టడానికి పెద్ద సంస్థలు వొస్తున్నాయని చెప్పారు. విశాఖ పట్నంలో కొండాలని, ఘనులను, భూములను దోచుకున్నారు. ఋషికొండలో ప్రజల సొమ్ముతో ప్యాలస్ లు కట్టుకున్నారని ఆరోపణలు చేశారు.

## చిరంజీవి జన్మదినం సందర్బంగా గరుడ కంటి మరియు దంత వైద్యశాల వారిచే ఉచితంగా పరీక్షలు

విజయవాడ (శుభోదయం న్యూస్ )సెంట్రల్ రిపోర్టర్ : కండ్రిక సెంటర్ నందు జనసేన కమిటీ ఆధ్వర్యంలో మెగస్టార్, పద్మవిభూషణ్, డా? చిరంజీవి, జన్మదినం సందర్భంగా గరుడ కంటి మరియు దంత వైద్యశాల వారిచే ఉచిత కంటి మరియు దంత వైద్య శిబిరం నిర్వహించడం అయినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెంట్రల్ నియోజకవర్గ బోండా ఉమామహేశ్వరరావు, పాల్గొని వృద్ధులకు కళ్ళజోళ్ళ పంపిణీ చేసి , కేక్ కట్ చేసి మెగాస్టార్ చిరంజీవి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. మెగాస్టార్ చిరంజీవి అద్భుతమైనటువంటి నటులు అని రాష్ట్రవ్యాప్తంగా అనేక నగరాల్లో పల్లెల్లో మెగా మెడికల్ క్యాంపులు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి మెగా అభిమానులు తమ అభిమానాన్ని ప్రజలకు పంచుతున్నారని. అందులో భాగంగా ఈరోజు సెంట్రల్ నియోజకవర్గం కండ్రిక లో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేస్తా ఉన్నామని మెగాస్టార్ చిరంజీవి, ఏదైతే రక్తదానం చేయండి మరో ప్రాణాన్ని కాపాడండి, నేత్రదానం చేయండి మరొకరికి చూపు ఇవ్వండి అంటూ పిలుపునిచ్చారో అదే దిశగా అడుగులు వేస్తూ గరుడ కంటి ఆసుపత్రి వారు ఉచితంగా కంటి పరీక్షలు చేసి కళ్ళజోళ్ళు పంపిణీ చేయడం, ఇలాగే రాజకీయ పార్టీలు పెద్దల పుట్టినరోజులు తదితర కార్యక్రమాలకు పేదవారికి అండగా ఇటువంటి కార్యక్రమాలు ఎన్నో చేయాలని. జనసేన తో పాటు ఎన్ డి ఏ కూటమి పార్టీల సభ్యులు స్వచ్ఛందంగా అన్ని సెంటర్లలో ఇలాగే సేవా కార్యక్రమాలు చేస్తూ మెగాస్టార్ చిరంజీవి ఎంతో పేరును తీసుకొని వస్తున్నారని ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి బోండా ఉమా, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు జనసేన రహీమ్,కమల్ల సోమనాథం,టిడిపి రవి కుమార్ (నెయ్యి కంపెనీ)పలగాని శివ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సుజనా ఫౌండేషన్ మెగా వైద్య శిబిరానికి ఏడవ రోజూ అనూహ్య స్పందన



విజయవాడ (శుభోదయం న్యూస్ )వెస్ట్ రిపోర్టర్ : సుజనా ఫౌండేషన్ షేర్ ఇండియా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆగస్టు 16న పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) ప్రారంభించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభిస్తుంది. 30 రోజులపాటు నిరంతరాయంగా కొనసాగనున్న ఉచిత మెగా వైద్య శిబిరాల్లో భాగంగా భవానిపురం ఎన్డీయే కార్యాలయంలో గురువారం పశ్చిమ ప్రజలు స్థానికులు భారీ సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున రోగులు ఈ శిబిరానికి తరలి వస్తున్నారు. ప్రముఖ వైద్య నిపుణులు గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ ఎమ్ ఎస్ ఎఫ్ ఆర్ సి ఎస్ ( బ్రిటన్) డాక్టర్ సి ఎల్ వెంకట్రావు ఈ వైద్య శిబిరంలో తమ సేవలను అందిస్తున్నారు. కంటి తుడుపు చర్యగా కాకుండా రోగులకి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేస్తున్నారు. వారం రోజులపాటు జరిగిన వైద్య శిబిరంలో 512 మంది రోగులకు వైద్య



పరీక్షలు నిర్వహించారు. ముగ్గురు మహిళలకి గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ పాజిటివ్ రాగా , ఇద్దరు పురుషులకి టిబి నిర్ధారణ అయింది. హెల్త్ క్యాంప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బొమ్మ కంటి వెంకటరమణ రోగులకి కౌన్సిలింగ్ నిర్వహించి తగు జాగ్రత్తలు తెలియజేశారు. సెప్టెంబర్ 16 వరకు వైద్య శిబిరాన్ని భవానిపురంలోని ఎన్డీయే కార్యాలయంలోనే నిర్వహించనున్నట్లు సుజనా ఫౌండేషన్ కోఆర్డినేటర్ వీరమాచనేని కిరణ్ తెలిపారు. పశ్చిమ ప్రజలకు మరిన్ని వైద్య పరీక్షలను నిర్వహించి మెరుగైన వైద్యం అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ అవకాశాన్ని పశ్చిమ ప్రజలందరూ ముఖ్యంగా మహిళలందరూ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సుజనా ఫౌండేషన్ సభ్యులు చింతా బాబి,సృజన్, మంతెన తరుణ్, తమ సేవలను అందిస్తున్నారు.

## బదిలీపై మార్కాపురం వెళుతున్న ఎస్సై సైదు బాబును అభినందించి, సన్మానించిన



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్) : సాధారణ బదిలీలలో భాగంగా పామూరులో విధులు నిర్వహిస్తున్న ఎం సైదుబాబు మార్కాపురం బదిలీ అయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గుంట గాని పేతురు సంఘ సభ్యులతో కలిసి సైదు బాబుని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గుంటగాని మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచి, పేదలకు సత్వర న్యాయం చేసిన సైదు బాబు అభినందనీయుడని భవిష్యత్తులో ఉద్యోగరీత్యా ఉన్నత పదవిలో ఉండాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లబోతుల వెంకటేశ్వర్లు, లోకసాని రవికుమార్, జగన్నాథం మల్లికార్జున, జగదాభి అనిల్, రాజారాం, జక్కుల వెంకటలక్ష్మి, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## యారవ శ్రీనుకు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి మహిళ నాయకురాలు లూనా జబీన్



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాబోతున్న టిడిపి యువ నాయకులు ట్రబుల్ షూటర్ యారవ శ్రీను ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి మహిళా నాయకురాలు లూనా జబీన్. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యకర్త దగ్గర నుంచి నాయకుడి వరకు అందరినీ సమానంగా చూసే గొప్ప గుణం యారవకు సొంతం అని, ఏఎంసి పదవికి వన్నె తెస్తాడని అన్నారు. యారవను ఏఎంసీ చైర్మన్ గా నియమించిన డాక్టర్ ఉగ్రకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.

# యారవ శ్రీనుకు శుభాకాంక్షలు తెలిపిన వెలుగు కార్యాలయ సిబ్బంది



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాబోతున్న టిడిపి యువ నాయకులు ట్రబుల్ షూటర్ యారవ శ్రీను ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన వెలుగు కార్యాలయ సిబ్బంది. .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్త దగ్గర నుంచి నాయకుడి వరకు అందరినీ సమానంగా చూసే గొప్ప గుణం యారవకు సొంతం అని, ఏఎంసి పదవికి వన్నె తెస్తాడని అన్నారు. యారవను ఏఎంసీ చైర్మన్ గా నియమించిన డాక్టర్ ఉగ్రకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు కార్యాలయ అధికారులు సిబ్బంది, పలువురు పట్టణ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# చల్లా వారి వివాహ వేడుకలో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీను




ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): పామూరు మండలం వెస్ట్ కట్టి కిందపల్లె గ్రామంలో జరుగుతున్న చల్లా వారి వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపిన కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు. వధూవరులను ఆశీర్వదించిన వారిలో చల్లా శివయ్య, పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, ఆర్ఆర్ రఫీ, పత్తు మస్తాన్ తదితరులు ఉన్నారు.

# శ్రీ కోదండరామ స్వామి ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న డాక్టర్ ఉగ్ర,యారవ శ్రీను



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలోని ఇనిమెర్ల గ్రామంలో జరుగుతున్న శ్రీ శ్రీ సీతా సమేత కోదండ రామస్వామి వార్ల ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ శ్రీనివాసులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వారి ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదం తీర్థప్రసాదాలు స్వీకరించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పువ్వాడి వెంకటేశ్వర్లు, నల్లబోతుల వెంకటేశ్వర్లు, బోయల నారాయణరెడ్డి పలువురు టిడిపి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గద్దె వారి నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న మెంటా నరసింహారావు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణానికి చెందిన గద్దె సుధాకర్ దంపతుల కుమార్తె డాక్టర్ గద్దె హేమ సుధ నిశ్చితార్థ వేడుకలు వైకుంటపురం (వరికుంటపాడు) లోని శ్రీ పద్మావతి, గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా జరిగాయి. ఈ నిశ్చితార్థ వేడుకలకు హాజరై డాక్టర్ సాయి, డాక్టర్ గద్దె హేమ సుధా లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి యువ నాయకులు మెంటా నరసింహారావు. ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన భీమా నాయక్




ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా భీమా నాయక్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలువురు ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పామూరు మండలం లో శాంతి భద్రతల విషయంలో రాజీ పడకుండా విధులు నిర్వహిస్తామని, ముఖ్యంగా పట్టణానికి పెద్ద సమస్యగా మారిన ట్రాఫిక్ పై ప్రత్యేక దృష్టి సారించి ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపుతానని ఆయన అన్నారు. పామూరు మండల ప్రజలు పోలీస్ అధికారులకు సిబ్బందికి సహకరించి పోలీసుల నుంచి ఉన్నత సేవలు పొందాలని ఆయన సూచించారు.

# గ్రామాభివృద్ధి తీర్మానాలపై దృష్టి సారించండి!- మంత్రి డోలా



టంగుటూరు, (శుభోదయం న్యూస్ ): గ్రామ అభివృద్ధి తీర్మానాలపై దృష్టి సారించి అభివృద్ధి వైపుగా పయనించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుండి ప్రారంభం కానున్న గ్రామసభల్లో కొండపి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు వారి వారి గ్రామాల్లో జరగవలసిన మరియు జరుగుచున్న గ్రామీణ అభివృద్ధి తీర్మానాలు ఈ గ్రామ సభల్లో తీర్మానించవలసిందిగా కోరారు. ఆయనతోపాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జోన్ 1 ఇంచార్జ్ దామచర్ల సత్య ఉన్నారు.

# శ్రీ కోదండరామ స్వామి ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మెంటా నరసింహారావు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్ ): కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలోని తిరగలదిన్నె గ్రామంలో జరుగుతున్న శ్రీ శ్రీ సీతా సమేత కోదండ రామస్వామి వార్ల ప్రతిష్ట మహోత్సవంలో ఆలయ ధర్మకర్త పచ్చిపులుసు శ్రీరాములు (అభిరామ్ హోటల్ అధినేత) తో కలిసి ప్రతిష్ట మహోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన టిడిపి యువ నాయకులు మెటా నరసింహారావు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఫార్మా కంపెనీ ప్రమాదాలపై సమగ్ర విచారణ జరిపించాలి: కృష్ణం నాయుడు డిమాండ్



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): అనకాపల్లి జిల్లా.. అచ్యుతాపురం సేజ్ లోని ఫార్మాకంపెనీలో రియాక్టర్ పేలుడు ఘటనపై పెద్ద సంఖ్యలో ప్రాణాల కోల్పోవడం ప్రతి హృదయం తీవ్రంగా కలిసి వేసిందని, ప్రతి ఒక్క బాధితుడిని ఆదుకునే బాధ్యత, ప్రభుత్వం తీసుకోవాలని, బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని, పరిశ్రమల శాఖ, ఆరోగ్యశాఖ, అధికారులతో పాటు, స్థానిక, అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు, మంత్రులు, కలెక్టర్లు, ఈ పరిశ్రమ మీద, ఒత్తిడి తీసుకువచ్చి, మెరుగైన వైద్య సేవలు అందించాలని, మృతుల కుటుంబానికి, కోటి రూపాయలు నష్టపరిహారం అందించాలని, ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి, కంపెనీ యాజమాన్యంపై, క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం, కంపెనీలపై చర్యలు తీసు కోకపోవడం వల్లే, వరుసగా ఇటువంటి ప్రమాదాల జరుగుతున్నాయని, ఉత్తరాంధ్ర బీసీ, సంక్షేమ సంఘం, ఉపాధ్యక్షులు, కృష్ణం నాయుడు, ఒక ప్రకటనలో తెలియపరిచినారు.

# ఫార్మాకంపెనీలో రియాక్టర్ పేలుడు ఘటన ఉన్నతస్థాయి విచారణ జరపాలన్నారు


## నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం



బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్) ఆగస్టు 22 :అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లో ఉన్న ఫార్మాకంపెనీలో రియాక్టర్ పేలుడు ఘటన దురదృష్ట కరమని నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం తెలిపారు సంఘటన నేపథ్యంలో పలువురు మరణించడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని మరణించినవారి కుటుంబాలకు నవతరంపార్టీ నుండి ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు.ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు న్యాయమైన పరిహారం అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి విజ్ఞప్తి చేశారుగాయపడి చికిత్సపొందుతున్న వారికి ఉచితంగా ఉత్తమ వైద్యం అందించాలి వారు కోలుకునేంతవరకూ ఆర్థిక సహాయం చేయాలన్నారుఈ ప్రమాదంపై ఉన్నతస్థాయి విచారణ జరపాలన్నారు మళ్లీ ఇలాంటివి జరక్కుండా గట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు.

# ఆయిల్ ట్యాంకర్ల డ్రైవర్ల సమస్యలను తీర్చాలి

## సమయపాలన దిశగా హెచ్పీసీఎల్ నిబంధనలు పాటించండి ధర్నా చేసిన ఆయిల్ ట్యాంకర్ల డ్రైవర్లు



సిద్ధవటం, ఆగస్టు 22, (శుభోదయం న్యూస్): మండల పరిధిలోని కడప చెన్నై జాతీయ రహదారి పక్కన వెలసి ఉన్న హెచ్పిసిఎల్ ఆయిల్ కంపెనీ వద్ద గురువారం హెచ్పీసీఎల్ డ్రైవర్లు హెల్పర్లు యూనియన్ ఆధ్వర్యంలో వారి సమస్యలను పరిష్కారం కోసం 250 ఆయిల్ ట్యాంకర్ల డ్రైవర్లు వాహనాలు నిలుపుదల చేసి ధర్నాకు దిగారు డిపో మేనేజర్ మొండి వైఖరి నశించాలి డ్రైవర్ల సమస్యలను తీర్చాలి అని నినాదాలు పలికారు ఈ సందర్భంగా డ్రైవర్ల యూనియన్ అధ్యక్షుడు షరీఫ్ హుస్సేన్ మాట్లాడుతూ మా బాధలు ఎవరికి చెప్పుకోవాలి అంటూ డ్రైవర్ ఉద్యోగం చేయడం కంటే బిగ్ చాటర్న చేసుకోవడం చేసుకొని బ్రతకటం చాలా బాగుంటుందన్నారు డిపో మేనేజర్ డ్రైవర్ల సమయపాలన దిశగా అమలు చేయడం లేదని నోటీసు బోర్డు బోర్డులో టైమింగ్ పెట్టిన కూడా మేనేజర్ తీరు మారలేదు అన్నారు గతంలో ఉన్న డీఎం కూడా ఇలాగే డ్రైవర్లను హింసించే వారన్నారు మధ్యాహ్నం రాత్రి డ్రైవర్లకు భోజనం కూడా దొరకడం లేదని కంపెనీలో క్యాంటీన్ ఏర్పాటు చేయాలని రూల్స్ ఉన్నా కూడా పర్మిషన్ ఇవ్వడం లేదని ఆయన అన్నారు డ్రైవర్ల ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాలకు వచ్చి రాత్రి 10 గంటలకు కూడా లోడింగ్ కావడం లేదని కంపెనీ సమయం సాయంత్రం 5:30 కే మూతపడుతుందన్నారు 15 రోజులలో మా సమస్యలు పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె ఏర్పాటు చేస్తామన్నారు హెచ్పీసీఎల్ కంపెనీ వద్ద నిరసన ఏర్పాటు చేసిన ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్లు

# ఎన్ టీ ఆర్ మెమోరియల్ బాక్స్ క్రికెట్ లీగ్ గ్రౌండ్ ప్రారంభం



విజయవాడ (శుభోదయం న్యూస్ )సెంట్రల్ రిపోర్టర్ : గురువారం ఉదయం సెంట్రల్ నియోజకవర్గంలోని పైపుల రోడ్ జక్కంపూడి రోడ్డు వద్ద ఎన్టీఆర్ మెమోరియల్ బాక్స్ క్రికెట్ లీగ్ గ్రౌండ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యు,టిడిపి పోలిట్ బ్యూరోసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, పాల్గొని ప్లే గ్రౌండ్ నందు క్రికెట్ ఆడటం జరిగిది నారా చంద్రబాబు నాయుడు, అధికారం లో స్పోర్ట్స్ కి చాల ఖర్చు పెట్టారు అని మౌలిక సదుపాయాలు కలిపించారు,విద్యార్థుల శారీరక, మానసిక వికసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని, ఇటు వంటి గ్రౌడ్స్ లో క్రికెట్ ట్రైన్ అయ్యి సెంట్రల్ నియోజకవర్గానికి మంచి పేరు తేవాలని నాకు కూడా క్రీడలు అంటే ఇష్టమని , క్రీడలకు, క్రీడాకారులకు నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది అని బొండా ఉమ, తెలియజేసారు.

# దేవుళ్ళ పేర్లతో వంకలు వాగులు ధ్వంసం చక్రం తిప్పిన ఓ ఔట్సోర్సింగ్ ఉద్యోగి



సిద్దవటం,(శుభోదయం న్యూస్ ):మండల పరిధిలోని కడప చెన్నై ప్రధాన రహదారి రహదారి పక్కన సర్వే నెంబర్ 70లో గత ప్రభుత్వంలో వంకలు వాగులు, కొండలు చదును చేసి అక్రమంగా దేవలాలు కట్టేందుకు సిద్ధపడ్డారు గత ప్రభుత్వంలో ఓ ఎమ్మెల్యే అండదండలతో కడప మున్సిపాలిటీలో ఔట్సోర్సింగ్ ఉద్యోగి వాగోల వంకలు చదును చేశారు పెద్దపల్లి గ్రామపంచాయతీ అప్రూవల్ లేకుండా



భారీగా రేకుల షెడ్లు ఏర్పాటు చేశారు గత పర్వతంలో అంతా నా ఇష్టం అన్నట్లు వంకలు వాగులు చదును చేశారు ఇటీవల ఒక మహిళ జిల్లా సర్వోన్నత అధికారికి ఫిర్యాదు చేయడంతో ఆ ప్రాంతంలో విచారణ చేపట్టాలని సిద్ధవటం రెవిన్యూ యంత్రాంగానికి ఆదేశించారు సిద్ధవటం రెవిన్యూ అధికారులు గురువారం విచారణ చేపట్టారు ఆలయాల పేరుతో కోట్ల రూపాయల విలువ చేసే భూములను కాజేశారని రెవెన్యూ అధికారులు పరిశీలించారు ఫోటో రైట్ అప్ ఆలయ ఆవరణంలో పరిశీలిస్తున్న సిద్ధవటం తాసిల్దార్ సిబ్బంది.

# కడప జిల్లా ఎస్పీ ఆదేశాలతో పిచ్చి మొక్కలు తొలగింపు



సిద్ధవటం, (శుభోదయం న్యూస్ ): ఆగస్టు 22: సిద్ధవటం మండల హెడ్ క్వార్టర్ జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణం పరిసర ప్రాంతాల్లో గురువారం సిద్ధవటం మండల ఎస్సై,కడప జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ ఆదేశాలతో జెసిబి యంత్రం సహాయంతో పిచ్చి మొక్కలు తొలగించారు ఈ సందర్భంగా మండల ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు, విద్యార్థినిలు మంచి ఉజ్వల భవిష్యత్తులో ఉత్తీర్ణులై ఎంతో ఉన్నతమైన స్థాయికి ఎదగాలని మాపై అధికారులు ఆదేశాలతో విద్యార్థులకు ఎటువంటి సమస్య లేకుండా మంచి వాతావరణంలో ఉండేటట్లు పిచ్చి మొక్కలు తొలగిస్తున్నామని ఉపాధ్యాయులు చెప్పిన విద్యా బోధన ప్రతి ఒక్కరు కూడా ఆలకించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు సమకూర్చిందని మధ్యాహ్నం మిడ్ డే మీల్స్ కూడా రుచికరమైన భోజనంతో ప్రతి విద్యార్థికి అందిస్తున్నారని ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో ఉండాలని మండల ఎస్సై చిరంజీవి తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రబుల్ షూటర్ యారవ శ్రీనుకు శుభాకాంక్షలు తెలిపిన ముస్లిం మైనారిటీ నాయకులు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్ ):కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాబోతున్న టిడిపి యువ నాయకులు ట్రబుల్ షూటర్ యారవ శ్రీను ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన పట్టణ ఫోర్ మెన్ కమిటీ సభ్యులు షేక్ గౌస్ బాషా, షేక్ చిన్న హాజీ మలన్ (రైస్) షేక్ సింగనపల్లి హాజీ మస్తాన్, షేక్ ముప్పర్లపాటి బాదుల్లా, షేక్ అబ్దుల్, ఫేక్ మస్తాన్, కావిటి సుబ్బయ్య తదితరులు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్త దగ్గర నుంచి నాయకుడి వరకు అందరినీ సమానంగా చూసే గొప్ప గుణం యారవకు సొంతం అని, ఏఎంసి పదవికి వన్నె తెస్తాడని అన్నారు. యారవను ఏఎంసీ చైర్మన్ గా నియమించిన డాక్టర్ ఉగ్రకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజరాజేశ్వరి సన్నిధిలో దారపనేని, గుర్రం



ప్రకాశం జిల్లా బ్యూరో,బకనిగిరి నియోజకవర్గం పామూరు మండలం మోపాడు గ్రామానికి చెందిన ప్రముఖ బిల్డర్ దారపనేని సుబ్బారావు, మోపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు, తెలజాల ప్రసాదు, పచ్చవా బాబు, బింగి నారాయణ, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి విజయానికి సంబంధించి మొక్కుకున్నా మొక్కును గురువారం తీర్చుకున్నారు. అమ్మవారికి ఉగ్ర నరసింహారెడ్డి పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనానంతరం గోశాలను సందర్శించి గోశాల నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# రెంటాల జెడ్పీ పాఠశాల దుస్థితిపై దృష్టి సారించిన ఎమ్మెల్యే బ్రహ్మా రెడ్డి

## - మంత్రి లోకేష్ స్పందనతో అధికారుల్లో చలనం



రెంటచింతల(శుభోదయం న్యూస్): మండల పరిధిలోని రెంటాల గ్రామ జడ్పీ పాఠశాల దుస్థితిని వివరిస్తూ ఈ నెల 20 తేదీన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి విద్యాశాఖ మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి వినతి పత్రాన్ని అందజేశారు. తక్షణమే స్పందించిన మంత్రి లోకేష్ ఆదేశాలతో జిల్లా అధికారుల్లో చలనం కలిగింది. ఇప్పటివరకు పాఠశాల అభివృద్ధికి ఎన్ని నిధులు కేటాయించారు? పాఠశాల దుస్థితి పరిస్థితుల్లో ఉండటానికి కారణాలు ఏమిటి? తదితర విషయాలపై నివేదిక అందించాలని మంత్రి లోకేష్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారులు గురువారం రెంటాల జడ్పీ పాఠశాలను సందర్శించారు. సత్తెనపల్లి డిప్యూటీ డీఈవో ఏసుబాబు, రెవెన్యూ అధికారులు పాఠశాల స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. 403 సర్వే నెంబర్ లో నాలుగు ఎకరాల 60 సెంట్లు పాఠశాలకు చెందినట్లుగా రెవెన్యూ రికార్డుల్లో నమోదు కాగా అందులో మూడు ఎకరాల వరకు తమకు చెందిందని పలువురు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో సమస్య జఠిలంగా మారి పాఠశాల అభివృద్ధి పనులు ఇప్పటివరకు సాగక నిలిచిపోయాయి. కోర్టు పరిధిలో ఉండడంతో ఆరు గదుల నిర్మాణానికి 72 లక్షలు, ఫేజ్ 2 కింద రూ. 63 లక్షల నిధులు పాఠశాల అభివృద్ధికి కేటాయించినా నిర్మాణ పనులు జరగక పాఠశాల విద్యార్థులు చాలీచాలని గదుల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాల దుస్థితిని ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి త్వరితగతిన పరిష్కరించే దిశగా విద్యామంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో రెంటాల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ముల్లంగి వారి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల



కనిగిరి ఆర్సి ఇన్చార్జి, (శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా వైయస్సార్ పార్టీ యూత్ జాయింట్ సెక్రటరీ ముల్లంగి రవీంద్రారెడ్డి కుమారుడి మొదటి జన్మదిన వేడుకలు ఒంగోలులోని కావేరి గ్రాండ్ నందు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కనిగిరి వైసీపీ ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు.ఇందులో భాగంగా ఒంగోలు టౌన్ వైసీపీ యూత్ అధ్యక్షుడు కటారి శంకర్, సీసీ కె ఆర్ లక్ష్మణ్ కుమార్రెడ్డి,గోనె తిరుపతిరావు,కావేటి రవికుమార్, కార్పొరేట్ ఇంతియాజ్, సాగర్, వైసిపి నాయకులు సానా రమణారెడ్డి, నరాల రమణారెడ్డి, స్టూడెంట్ వింగ్ జిల్లా అధ్యక్షుడు అమర్నాథరెడ్డి, పుల్లారెడ్డి,బాకా బ్రదర్స్, శివారెడ్డి, రమేష్, హైకోర్టు లాయర్ స్నేహలత రెడ్డి, శతాధిక ప్రతిష్టాపన చార్య శ్రీ పరాంకుశం కేశవచార్యులు,, ఆర్కే ఫర్నిచర్స్ రవికుమార్, ఎస్.కె కాలేషావలి, కేశవరెడ్డి, శేఖర్, కళ్యాణ్ ప్రకాశం జిల్లా లాయర్ అసోసియేషన్. మాజీ అధ్యక్షులు బి. భాస్కర్, వైసిపి నాయకులు సాబీర్, అగ్రికల్చర్ రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మ రెడ్డి, రెడ్డిమెడికల్ రమణ, కాసు వెంకటేశ్వర్లు కుండా శ్రీనివాసరెడ్డి,రెడ్డి,,జయప్రకాష్, జనార్ధన్, కావేరి గ్రాండ్ హోటల్ అధినేత ఆనందరావు, కృష్ణాపురం సర్పంచ్ నరాల వెంకటరెడ్డి, పలువురు వైసిపి నాయకులు,బంధుమిత్రులు ముల్లంగి షణ్ముఖ వర్ధన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ వి ఆర్ కృష్ణ తేజ!




టంగుటూరు(శుభోదయం న్యూస్ ): రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ మరియు డైరెక్టర్ డి ఆర్ కృష్ణ తేజ గురువారం టంగుటూరు మండల పరిధిలోని పలు ప్రాంతాలను సందర్శించడం




జరిగింది. ఈ క్రమంలో సూరారెడ్డిపాలెం గ్రామంలోని ఉపాధి హామీ పనులు వాటి పనితీరును పరిశీలించడం తద్వారా పలు సూచనలు చేయటం జరిగింది. ఈ సందర్భంగా పి ఆర్ ఆర్డబ్ల్యూఎస్ కి సంబంధించిన గోకులం షెడ్లకు సంబంధించిన అన్ని పనులను నేడు జరిగే గ్రామ సభల్లో తీర్మానాలు పొంది విధి విధానాలను తయారు చేయాలని ఈ సందర్భంగా ఆయా శాఖ అధికారులకు ఆయన సూచించారు. అదేవిధంగా జయవరం గ్రామ పంట పొలాలను ఆయన పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంబంధిత మండల జిల్లా స్థాయి అధికారులు స్థానిక రైతు నాయకులు పాల్గొనడం జరిగింది.

## కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన డిఈఓ సుభద్ర.



ప్రకాశం జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్ ):కనిగిరి నియోజకవర్గం పామూరు లోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి డి సుభద్ర ఆకస్మిక తనిఖీ చేసి పాఠశాల రికార్డ్స్ ను పరిశీలించారు. విద్యార్థును లకు పలు సూచనలు సలహాలు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జి కరుణ కుమారి, కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు. కేజీబీవీ లో విద్యా విధానం, పరిశుభ్రమైన భోజనం పై ఆమె సంతృప్తి చెంది ప్రిన్సిపాల్ కె సజన ను అభినందించారు.

# అచ్చుతాపురం ఫార్మా కంపెనీ ప్రమాదాలపై పరిశీలించిన సీఎం చంద్రబాబు నాయుడు





విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్): అనకాపల్లి జిల్లా : అచ్యుతాపురం సేజ్ లోని ఫార్మాకంపెనీలో రియాక్టర్ పేలుడు ఘటనపై పెద్ద సంఖ్యలో ప్రాణాల కోల్పోవడం వల్ల పరామర్శించడానికి వచ్చిన ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులను ప్రతి హృదయం తీవ్రంగా కలిసి, ప్రతి ఒక్క బాధితుడిని ఆదుకునే అవకాశం కల్పిస్తామని మెరుగైన చికిత్స అందజేస్తామని చనిపోయిన వారి కూడా బాధ్యత, ప్రభుత్వం వాయిస్తుందని తెలియజేశారు అలాగే హాస్పిటల్ వైద్య సిబ్బందికి మెరుగైన వైద్యం ఇవ్వాలని అంతేకాకుండా తీవ్రంగా గాయపడిన వారిని పరామర్శించారు ధైర్యం చెప్పారు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు జిల్లా కలెక్టర్ అచ్చుతాపురం సెజ్ ఫార్మా కంపెనీ ప్రమాద బాధితులను విశాఖ మెడికవర్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు.ఆరా తీశారు.బాధితులు పూర్తిగా రికవరీ అయ్యే వరకూ చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. అలాగే బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. తమ వారికి ఎలాంటి ప్రమాదం జరగదని, త్వరలోనే కోలుకుంటారని చంద్రబాబు భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా అండగా ఉంటానని బాధిత కుటుంబాలకు చంద్రబాబు హామీ





ఇచ్చారు. చికిత్స పొందుతున్న వారు పూర్తి ఆరోగ్యవంతులై తిరిగి రావాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను. ఈ ఘోర దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రూ. 1 కోటి చొప్పున, తీవ్రంగా గాయపడిన వారి కుటుంబాలకు రూ. 50 లక్షలు, స్వల్పంగా



గాయడిన వారికి రూ. 25 లక్షలు చొప్పున ఇస్తున్నాం. భవిష్యత్ లోను బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన అన్ని చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు తెలిపారు.మరోవైపు అచ్యుతాపురం సెజ్‌లోని 'ఎసైన్షియా అడ్వాన్స్‌డ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్'లో జరిగిన ప్రమాదంపై ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. పరిశ్రమలలో సేఫ్టీ ఆడిటింగ్ జరపాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన చెప్పారు. అధికారంలోకి వచ్చిననాటి నుంచి పరిశ్రమలలో సేఫ్టీ ఆడిట్ చేయమని చెబుతూనే ఉన్నానని ఆయన తెలిపారు. ఈవిషయంలో కంపెనీ యాజమాన్యాలు భయపడుతున్నాయని, వాళ్లకు వివరించాల్సిన అవసరం ఉందని పవన్ అభిప్రాయపడ్డారు. గురువారం ఉదయం జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.పరిశ్రమలలో సేఫ్టీ ఆడిట్ గురించి సెప్టెంబర్‌లో చర్చించాలనుకున్నాం. కానీ, ఈ నెల చివరలోనే ఈ విషయంపై కంపెనీల ప్రతినిధులతో మాట్లాడుతాను' అని పవన్ అన్నారు. సేఫ్టీ ఆడిటింగ్ జరిగితే పరిశ్రమలు మూతపడతాయోమోనని యజమానులు ఆందోళన చెందుతున్నారని, దీని గురించి వారిని ఎడ్యుకేట్ చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కనీస భద్రత కల్పించాల్సిన బాధ్యత పరిశ్రమలపై ఉందని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. 'ఎసెన్షియా అడ్వాన్స్‌డ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట కొనసాగుతున్న ఈ రసాయనిక కర్మాగారానికి ఇద్దరు యజమానులు ఉన్నారు. వీరి మధ్యన విభేదాలు ఉండటంతో సేఫ్టీ ఆడిట్ చేయించలేదు' అని పవన్ తెలిపారు.

## చిలకల వారి వివాహం మహోత్సవంలో పాల్గొన్న కనిగిరి వైసిపి ఇన్చార్జి దద్దాల



కనిగిరి ఆర్ సి ఇన్చార్జి, (శుభోదయం న్యూస్ ): కనిగిరి నియోజకవర్గం లోని వెలిగండ్ల,పామూరు సిఎస్పురం పి.సి.పల్లి మండలలో పలు వివాహ కార్యక్రమాలలో కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దల నారాయణ యాదవ్, వారి సతీమణి మంజు భార్గవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పీసి పల్లి మండలంలోని




పెద్దర్లపాడు లో చిలకల వారి వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వరుడు శివారెడ్డి ని కనిగిరి వైసీపీ ఇంఛార్జి దద్దాల నారాయణ యాదవ్ శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఓకే రెడ్డి, మండల సుదర్శన్, మేకల మాలాద్రి, భూమిరెడ్డి కొండారెడ్డి, బొర్రా రెడ్డి, పూలు జయరాం రెడ్డి, పోలిశెట్టి రాజా, ఉండేలా రామ్ రెడ్డి,కటికల వెంకట రత్నం, గొబ్బిల శ్రీను,రాజశేఖర రెడ్డి మరియు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## కస్తూర్బా విద్యాలయం కు వాటర్ ప్యూరిఫైడ్ డ్రింకింగ్ యూనిట్ ను బహుకరించిన చిరంజీవి అభిమానులు.



ప్రకాశం జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్ ):కనిగిరి నియోజకవర్గం పామూరులోని కస్తూర్బా గాంధీ విద్యాలయం కు పద్మ విభూషణ్, మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా వాటర్ ప్యూరిఫైడ్ డ్రింకింగ్ యూనిట్ ను బహుకరించిన చిరంజీవి అభిమానులు, జనసేన అభిమానులు.ఈ కార్యక్రమంలో షేక్ సంధాని, వెంగల్ శెట్టి బాబురావు, రామిశెట్టి సునీల్, పందిటి గురవయ్య, గోస్ట్ సునీల్ పలువురు చిరంజీవి అభిమానులు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేజీబీవీ విద్యార్థునులు పద్మ విభూషణ్ చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దాతలను కేజీబీవీ ప్రిన్సిపాల్ కె సజన అభినందించారు.

## : పాడి రైతులను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం
## పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి
## యువ నాయకులు మారినేని రామకృష్ణ



ప్రకాశం జిల్లా బ్యూరో,(శుభోదయం న్యూస్ ):వరికుంటపాడు మండలంలోని గ్రామీణ ప్రాంత ప్రజలు ముఖ్యమైన జీవనోపాధి పాడి పరిశ్రమ అయినందున వారికి మేలు చేయాలని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపాధి హామీ పథకం ద్వారా మినీ గోకులంలు రాయితీ పై అందిస్తున్నారు అని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మారినేని రామకృష్ణ అన్నారు.అందువలన మండలంలోని పాడి రైతులు(పశు పోషకులు) గొర్రెలు, మేకలు పెంపకదారులు, కోళ్ల ఫారం రైతులు మినీ గోకులంలు సద్వినియోగం చేసుకొని పాడి పరిశ్రమను మరింతగా అభివృద్ధి చేసుకోవాలని కోరారు.ముఖ్యంగా వర్షాకాలం పాడి రైతులు పశువులకు షెడ్ లు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతులను ఆదుకొని వారిని మరింతగా ప్రోత్సహించాలని ఉద్దేశంతో తిరిగి మినీ గోకులం షెడ్లు నిర్మాణానికి ప్రభుత్వం రాయితీ పై ప్రోత్సహిస్తుందని ఈ అవకాశాన్ని మండలంలోని పేద బడుగు బలహీనవర్గాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పాడి రైతులకు మినీ గోకులంలు పై సందేహాలు ఉంటే సమీపంలోని పశు వైద్యాధికారిని సంప్రదించి వివరాలు తెలుసుకోవాల్సిన గా తెలియజేయడమైనది.

## గ్రామసభలలో బాలల హక్కుల పరిరక్షణకు తీర్మానాలు జరగాలి




(శుభోదయం న్యూస్ ):రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా శుక్రవారం నుండి గ్రామపంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించడం సంతోషకరమైన విషయమని,ఈ సభలు గ్రామాభివృద్ధికి మరియు సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు మంచి పరిణామం అని గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ మంద్రు ప్రవీణ్ కుమార్, పారా లీగల్ వాలంటీర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు అన్నారు.ఈ గ్రామ సభలలో భావి భారత పౌరులైన బాలల హక్కుల గురించి తీర్మానాలు చేయాలని ప్రజా ప్రతినిధులను, ప్రభుత్వ అధికారులను గ్రామ ప్రజలను కోరుచున్నామని అన్నారు.మరి ముఖ్యంగా బాలల హక్కుల పరిరక్షణకు, బాల్య వివాహాల రహిత గ్రామాల లక్ష్యసాధనకు, బాల కార్మికులు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడానికి తీర్మానాలు చేయాలని మనవి చేసుకున్నట్లు తెలిపారు.

## ఇదేనా ఇందిరమ్మ రాజ్యంలో జర్నలిస్ట్‌లకు రక్షణ



**హైదరాబాద్, :** రైతు రుణమాఫీ అసలు వాస్తవాలను ప్రజలకు చూపించేందుకు సీఎం సొంత ఊరు కొండారెడ్డిపల్లికి వెళ్లిన మహిళా జర్నలిస్టులు సరితా, విజయారెడ్డిపై సీఎం అనుచరులు దాడి చేయటాన్నిభారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్ట్ లపై దాడి చేయటం హేయమైన చర్య అని మండిపడ్డారు. ఇందిరమ్మ పాలనగా ఫోజులు కొట్టే రేవంత్ రెడ్డి మీ పాలనలో మహిళా జర్నలిస్టులకే రక్షణ లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. 'ఇద్దరు మహిళ జర్నలిస్ట్ లు ఏం తప్పు చేశారు. రేవంత్ రెడ్డి లెక్క అడ్డమైన బాష మాట్లాడారా ఆయన లెక్క బూతులు తిట్టారా' అని నిలదీశారు. కొండారెడ్డి పల్లెలలో రైతులకు రుణమాఫీ జరిగిందా అని తెలుసుకోవటానికి వెళితే కాంగ్రెస్ గుండాలు దాడి చేయటమేమిటనీ ప్రశ్నించారు. ఆడపిల్లలని కూడా చూడకుండా బురదలో నూకేసి, కొట్టి, అసభ్యంగా ప్రవర్తించి వాళ్లకు అవమానం చేయటం ఎంత హేయమని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే రుణమాఫీ వంద శాతం చేసింది నిజమైతే ఎందుకు భయం? ఎందుకు నువ్వు పుట్టిన ఇంటి ముందట ఇద్దరు ఆడబిడ్డలకు అవమానం చేశావని కేటీఆర్ ప్రశ్నించారు. మహిళా జర్నలిస్టులపై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలపైన వెంటనే కేసులు నమోదు చేసి వారిని అరెస్టు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మహిళా కమిషన్ కూడా ఈ దాడిపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

## పోలాండ్ నుంచి ఇజ్రాయెల్, రష్యాకు ప్రధాని కీలక సలహా..



న్యూఢిల్లీ: రెండు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ మొదటగా పోలాండ్ లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో.. ఉక్రెయిన్, పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఘర్షణలపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఎలాంటి సమస్యనైనా యుద్ధభూమిలో కాకుండా సంభాషణలు, దౌత్యం ద్వారా పరిష్కరించుకోవచ్చని చెప్పారు. ఉక్రెయిన్ మరియు పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఘర్షణలు మనందరికీ తీవ్ర ఆందోళన కలిగించే విషయమని ప్రధాని మోడీ పేర్కొన్నారు. యుద్ధభూమిలో ఏ సమస్యకూ పరిష్కారం లభించదని భారత్ దృఢంగా విశ్వసిస్తోందని మోడీ చెప్పారు. మరోవైపు.. భారత్ తన స్నేహపూర్వక దేశాలతో చర్చలకు అన్ని విధాలా సహకారం అందించేందుకు సిద్ధంగా ఉందని ప్రధాని మోడీ తెలిపారు. తాము చర్చలు, దౌత్యానికి మద్దతు ఇస్తున్నామని ప్రధాని మోడీ అన్నారు. ఉగ్రవాదంపై పోరు కూడా అవసరమని భావిస్తున్నాం.. ఇది ప్రపంచ సవాలు, దీని కోసం అందరూ కలిసి రావాలని మోడీ సూచించారు. పోలాండ్ తర్వాత ప్రధాని మోడీ ఉక్రెయిన్‌లో కూడా పర్యటించడం గమనార్హం. ఉక్రెయిన్ పర్యటనకు ముందు ప్రధాని మోడీ బుధవారం మాట్లాడుతూ.. సమస్యాత్మక ప్రాంతంలో శాంతికి భారతదేశం మద్దతు ఇస్తుందని తెలిపారు. ఇది యుద్ధ యుగం కాదని.. ఏదైనా వివాదాన్ని దౌత్యం, చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని పునరుద్ఘాటించారు. పోలాండ్ రాజధానిలో భారతీయ కమ్యూనిటీ ప్రజలను ఉద్దేశించి ప్రధాని మోడీ మాట్లాడుతూ.. "దశాబ్దాలుగా భారతదేశం యొక్క విధానం అన్ని దేశాల నుండి దూరం పాటించడం. అయితే అన్ని దేశాలకు దగ్గరగా ఉండాలనేది నేటి భారత విధానం" అని పేర్కొన్నారు. నేటి భారతదేశం అందరితో కనెక్ట్ అవ్వాలని కోరుకుంటోందని మోడీ అన్నారు. నేటి భారతదేశం అందరి అభివృద్ధి గురించి మాట్లాడుతుంది.. నేటి భారతదేశం అందరితో ఉందని, ప్రతి ఒక్కరి ప్రయోజనాల గురించి ఆలోచిస్తుందని, ఏ దేశమైనా సంక్షోభాన్ని ఎదుర్కొంటే ముందుగా ఆదుకునేది భారత్ అని మోడీ చెప్పారు. "ప్రపంచంలో ఎక్కడైనా భూకంపం లేదా ఏదైనా విపత్తు సంభవించినట్లయితే, భారతదేశానికి ఒకే ఒక మంత్రం %-% ముందు మానవత్వం" అని ఆయన అన్నారు. కాగా.. ప్రధాని మోడీ రేపు (ఆగస్ట్ 23న) ఉక్రెయిన్ వెళ్లనున్నారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు ఏర్పడిన తర్వాత ఉక్రెయిన్‌లో పర్యటించనున్న తొలి భారత ప్రధాని మోడీనే. ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ ఆహ్వానం మేరకు ప్రధాని మోడీ ఉక్రెయిన్‌లో పర్యటించనున్నారు. వివాదానికి శాంతియుత పరిష్కారంపై తన అభిప్రాయాలను ఉక్రెయిన్ అధినేతతో పంచుకుంటానని మోడీ చెప్పారు. మోడీ మాస్కో పర్యటనకు దాదాపు ఆరు వారాల తర్వాత కీవ్‌లో పర్యటించనున్నారు. అయితే.. మోడీ మాస్కో పర్యటనను అమెరికా, కొన్ని పాశ్చాత్య మిత్రదేశాలు విమర్శించాయి.

## సీఎం రేవంత్ రెడ్డి నిజస్వరూపం బయట పడింది..



**హైదరాబాద్, :** సీఎం రేవంత్ రెడ్డి నిజస్వరూపం బయట పడిందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు గుప్పించారు. జనగామకు వచ్చి కొమురవెల్లి మల్లన్న మీద ఓట్టు వేసి ఆగస్టు 15 వరకు రైతులకు రుణమాఫీ చేస్తా అన్నాడని, ఏ ఊర్లో నైనా వంద శాతం రుణమాఫీ అయ్యిందా అని ఆయన ప్రశ్నించారు. ఇంకా 22 లక్షల మందికి రుణమాఫీ కాలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ మంత్రులే రుణమాఫీ మొత్తం కాలేదని ఒప్పుకున్నారని హరీష్ రావు గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలను కాపాడాలని యాదాద్రి నర్సింహ స్వామి ని వేడుకున్నా అని ఆయన అన్నారు. ఆగస్టు నెల వచ్చినా ఊర్లల్లో చెరువులు నింపడం లేదని ఆయన మండిపడ్డారు. రైతు భీమ, రైతు బంధు, చెరువులు నింపిన ఘనత కేసీఆర్ ది అని ఆయన వ్యాఖ్యానించారు. జాబ్ క్యాలెండర్ ఏమైంది. అని ఆయన ప్రశ్నించారు. రెండు లక్షల ఉద్యోగాలు ఏవి. అని ఆయన అన్నారు. అసెంబ్లీలో చర్చకు ఎందుకు భయపడ్డవ్ రేవంత్ రెడ్డి అని, పోలీసులను హెచ్చరిస్తున్న, మా కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం శాశ్వతం కాదని, చీఫ్ సెక్రటరీ మెడలు వంచైనా సరే బుణమాఫి చేయిస్తామన్నారు హరీష్ రావు. మోసం రేవంత్ రెడ్డి ది, పాపం కాంగ్రెస్ పార్టీది న అని హరీష్ రావు మండిపడ్డారు.

## పేదలకు భూములు ఇచ్చి ఆత్మగౌరవం పెంచారు ఇందిరాగాంధీ



**హైదరాబాద్, :**ఎడ్యుకేషన్, ఇరిగేషన్ మా ప్రయారిటీ అని నెహ్రూ పరిపాలన సాగించారని, బ్యాంకులను రైతుల కోసం జాతీయం చేశారు ఇందిరాగాంధీ అన్నారు సీఎం రేవంత్ రెడ్డి. పేదలకు భూములు ఇచ్చి ఆత్మగౌరవం పెంచారు ఇందిరాగాంధీ అని, సాంకేతిక రంగాన్ని పెంచి పోషించారు రాజీవ్ గాంధీ అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. సాంకేతిక విప్లవం తెచ్చారు రాజీవ్ గాంధీ అని, పీవీ లాంటి ప్రధానులు దేశం కోసం ప్రణాళికలు రచించి దేశాన్ని ముందుకు నడిపించారన్నారు. స్వతంత్ర పోరాటం కోసం గుజరాత్ నుండి గాంధీ.. వల్లభాయ్ పటేల్ బయలుదేరారని, అదే గుజరాత్ నుండి.. మోడీ.. అమిత్ షా లు బయలు దేరారని, ఆ ఇద్దరినీ చూస్తే దేశం గర్విస్తుంది ఈ ఇద్దరు దేశం సంపద లూటీ చేస్తున్నారన్నారు రేవంత్ రెడ్డి. అంతేకాకుండా..'బీఆర్ఎస్ సన్నాసులు బీజేపీ నీ ఎందుకు నిలదీయడం లేదు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందో.. మలినం అవుతుందో వాళ్ళ ఇష్టం. కేసీఆర్ ఎందుకు బీజేపీ దోపిడీ మీద ఎందుకు స్పందించడం లేదు. ట్విట్టర్ టిల్లు ఎందుకు మాట్లాడరు. బీజేపీకి అనుకూలం కాబట్టే ఆయన స్పందించరు. జేసీసీ విషయంలో బీఆర్ఎస్ విధానం ఏంటి..? అమిత్ షా.. మోడీని మెప్పించడానికి రాజీవ్ గాంధీ విగ్రహం తీసేస్త అంటున్నారు. ఎయిర్ పోర్ట్ కి రాజీవ్ గాంధీ పేరు మారుస్తాం అంటున్నారు. చెయ్ వేసి చూడు.. వీపు పగలకొట్టక పోతే పేరు మార్చుకుంట. తెలంగాణ కి తల్లి సోనియా గాంధీ. సచివాలయం బయట కాదు.. లోపల తెలంగాణ తల్లి విగ్రహం పెడతాం. పదేళ్లు ఈ సన్నాసులు ఎందుకు పెట్టలేదు తెలంగాణ తల్లి విగ్రహం. రైతుల ముసుగులో బీఆర్ఎస్ ధర్నా లు. ఏ రైతుకు మాఫీ కాకున్నా..కలక్టర్ కార్యాలయం లో కౌంటర్ పెట్టిన. 18 వేల కోట్లు రైతుల ఖాతాలో వేశాం. కేటీఆర్ తప్పుడు మాటలు మానుకో మాది ప్రజా పాలన రైతులకు..ప్రజలకు అందుబాటులో ఉన్నాం. రోజూ మేము 18 గంటలు ప్రజల మధ్యనే ఉంటున్నాం. ధర్నా చేయాల్సిన అవసరం ఏముంది. ప్రజల్ని పట్టించుకోకుండా ఉన్నారు మీరు. కాకుల లెక్క.. గద్దల లెక్క పిక్కుతున్నది వీళ్లే కదా. కేటీఆర్..హరీష్ లాంటి సన్నాసులు కదా మిమ్మల్ని దోచుకుంది. వాళ్ళు మిమ్మల్ని మోసం చేయడానికి వస్తున్నారు. పదేళ్లలో మీరు ఎంత మాఫీ చేశారు.. మేము ఎంత చేశామో చర్చకు సిద్ధం. నెక్టు మా జగ్గన్న నే చూసుకుంటారు. సోషల్ మీడియా నీ నమ్ముకున్న మోడీ ఏమయ్యారు. మీరు అంతే ఐతరు 400 గెలుస్త అని మోడీ ప్రచారం చేసుకున్నారు..ఏమైంది. వచ్చే ఎన్నికల్లో 39 లో 9 కూడా రావు' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# రుణమాఫీ రాజకీయం



రాష్ట్రంలో రుణమాఫీ రాజకీయం నడుస్తున్నది. అధికార, ప్రతిపక్షాలు పరస్పర విమర్శలకు దిగి బెట్టుకు పోతున్నాయి. రుణమాఫీతో ప్రజల ఆధరాభిమానాలను చూరగొనాలని అధికార కాంగ్రెస్ భావిస్తుండగా, అందులోని లోటుపాట్లను ఎత్తిచూపే పేర బీఆర్ఎస్ నానాయాగి చేస్తుండటం గమనార్హం. రైతులను పంట రుణాల నుంచి విముక్తులను చేయడమే తమ లక్ష్యమని రేవంత్ సర్కారు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆమేరకు రైతుల సంక్షేమం కోసం రుణమాఫీ చేయడానికి సర్కారు ఓ మంచి ప్రయత్నమే చేసింది. దాదాపు 22 లక్షల మందికి రైతులకు రూ. 17,933 కోట్ల సొమ్ము వారి ఖాతాల్లో పడింది. వ్యవస్థలో లోపాల మూలంగా కొంతమంది రైతులకు రుణమాఫీ సొమ్ము చేరలేదు. కాగా రాష్ట్ర క్యాబినెట్ రూ.31 వేల కోట్లమేర రుణమాఫీ చేయడానికి గ్రీన్సిగల్ ఇచ్చింది. ప్రభుత్వం చెప్పిన దానికి చేస్తున్న దానికి పొంతన కుదరడం లేదనే విమర్శలు వస్తున్నాయి. సీఎం ఒకలా, మంత్రులు మరోలా మాట్లాడటంతో గందరగోళానికి అవకాశం కలిగింది.గత బీఆర్ఎస్ సర్కారు సైతం రుణమాఫీని అమలుచేసింది. అప్పుడు కూడా సాంకేతిక లోపాలతో కొంతమందికి ఖాతాల్లో సొమ్ము పడలేదు. అవే ఇప్పటికీ కొనసాగడం ఆశ్చర్యం, విడ్డూరం. బ్యాంకులు ఆన్లైన్ ద్వారా రైతుల ఖాతాల్లో నేరుగా మాఫీ మొత్తాలను జమచేస్తాయి. సొమ్ముపడటం లేదని కొందరు రోడ్డెక్కడాన్ని సర్కారు తీవ్రంగానే పరిగణించాలి. పరిష్కారాలను కనుగొనాలి. రుణమాఫీని సజావుగా పూర్తిచేయాలి. ఇందులో రాజకీయకోణాన్ని సర్కారు పట్టించు కోవాల్సిన అవసరం లేదు. ఎస్ఎల్బీసీ ప్రకారం 47 లక్షల మందికి రూ.49 వేల కోట్లు మాఫీ చేయాల్సి ఉండగా, 22 లక్షల మందికే పరిమితం చేయడం న్యాయం అనిపించు కోదు. రుణమాఫీ అమలుకు వ్యవసాయ శాఖ గుర్తించిన 31 సాంకేతిక సమస్యలు ఆటంకమవుతున్నాయి. వాటిని వేగంగా పరిష్కరిస్తే విమర్శల నుంచి సర్కారు బయట పడేందుకు మార్గముంది. పథకం అమలు గురించి సలహాలు, సూచనలు చేయడం, స్వీకరించడం తప్పుకాదు. అలాగే పరస్పర భౌతికదాడులకు దిగడం మాత్రం సమర్థనీయం కాదు. సిద్దిపేటలో చోటుచేసుకున్న రాజకీయ విన్యాసాలు శాంతిభద్రతలకు చేటుచేసేవే. తప్పుడు సంకేతాలు పంపేవే. సర్కారు చిత్తశుద్ధిని శంకించాల్సిన పని లేదుకానీ, అదే సందర్భంలో ఆచరణే ప్రామాణికంగా గుర్తించాలి. ఇదిలావుండగా రూ.2 లక్షలకు పైబడిన అదనపు మొత్తాలను చెల్లిస్తేనే కొత్త పంట రుణాలిస్తామని బ్యాంకర్లు కొర్రీలు పెట్టడాన్ని చూస్తూ సర్కారు ఊరుకో కూడదు. దీనిపై ఎస్ఎల్బీసీపై ఒత్తిడి తేవాలి. అదనపు సొమ్ముతోపాటు ఎనిమిది నెలల వడ్డీని సైతం బ్యాంకులు ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నమాట అక్షరసత్యం. బీఆర్ఎస్ పాలనలో చేసిన మాఫీ కాస్త వడ్డీలకే పోయిందని అప్పట్లోనే విమర్శలు వచ్చిన సంగతి మనం గుర్తుంచుకోవాలి. 2014-15లో 35 లక్షల మందికి రూ.16,140 కోట్లు మాఫీ చేస్తే అందులో రూ.9800 కోట్లు కేవలం వడ్డీ కిందే పోయాయి. 2018-23 వరకు రూ. 19 వేల కోట్లకుగాను రూ.12 వేల కోట్లు వడ్డీకే చెల్లింది. రెండు సందర్భాల్లో రైతులకు ఆశించిన ప్రయోజనం నెరవేరకపోగా, సర్కారిచ్చిన మొత్తంలో రూ.20 వేల కోట్లు వడ్డీ కిందకే బ్యాంకులు జమేసుకున్నాయి. మరో ఆశ్చర్యకరమైన సంగతి ఏంటంటే ఎస్ఎల్బీసీ ప్రకారం 72 లక్షల మంది రైతు లుంటే 42 లక్షల మందికే రుణాలిస్తున్నారు. 30లక్షల మందిని అసలు పట్టించు కోవడమేలేదు. దీనికి ప్రభుత్వం సమాధానం చెప్పుకోవాలి. అందరికీ రుణాలు అందేలా గట్టి చర్యలు చేపట్టాలి. బ్యాంకర్లు ప్రభుత్వానికి సరిగ్గా జాబితాలు పంపకపోవడం, అవకత వకలు, అవినీతి, నిబంధనల మేర రైతన్నలను ముప్పుతిప్పలు పెట్టే పరిస్థితిని క్షేత్ర స్థాయిలో సర్కారు సరిచేయాలి. పంటల రుణమాఫీ ప్రక్రియ పూర్తికాకముందే ప్రతిపక్షం తొందరపడుతున్నాదని కాంగ్రెస్, శ్వేతపత్రం విడుదల చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుండం గమనార్హం. బ్యాంకు ఖాతాలు సరిగ్గా లేనివి, కుటుంబ నిర్ధారణ జరగని ఖాతాలు, ఆధార్ నెంబర్లల్లో తప్పులున్నవి, పాసుబుక్కు నంబర్లు లేనివి, బ్యాంకు ఖాతా, ఆధార్ పేరుతో సరిపోలనవి పెండింగ్లో ఉన్నాయని అధికారులు అంటున్నారు. ఈ లోపాలను వ్యవసాయ శాఖ వేగంగా పరిష్కార కేంద్రాల ద్వారా సరిచేస్తేనే రుణమాఫీకి సార్థకత. పరస్పర విమర్శలతో సమస్యను పక్కదారి పట్టిస్తే క్షమార్హం కాదు. మాఫీ చేయడంతో పాటు కొత్త రుణాలను రైతులకు త్వరగా ఇప్పించాల్సిన బాధ్యతా పాలకులదే.

# బిఆర్ఐపై మోడీ దాడి

ఈ నెల 17వ తేదీన జరిగిన దక్షిణాది దేశాల సదస్సులో వర్చువల్‌గా ప్రసంగించిన మోడీ చైనా అమలు చేస్తున్న 'బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్' (బి.ఆర్.ఐ) కార్యక్రమంపై దాడి చేశారు. నిలకడ లేని ప్రాజెక్టులకు చైనా వేల కోట్ల రూపాయల రుణాలను ఇవ్వటం ద్వారా ఆసియా, ఆఫ్రికా దేశాలను అప్పులలో మునిగిపోయేలా చేస్తున్నదని విమర్శించారు. బి.ఆర్.ఐకి ప్రత్యామ్నాయంగా ఇతర దేశాలతో కలిసి అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయటానికంటూ 'గ్లోబల్ డెవలప్‌మెంట్ కంపాక్ట్' (జి.డి.సి)ను మోడీ ప్రతిపాదించారు. ఇది పేద వర్ధమాన దేశాలు ప్రతిపాదించిన అభివృద్ధి నమూనాపై దృష్టి పెడుతుందని, అప్పులు చేస్తున్న దేశాలపై కూడా ఎలాంటి భారం మోపదని ఆయన చెప్పారు. జి.డి.సి లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దీని ద్వారా వాణిజ్యం అభివృద్ధి చెందుతుందని, సుస్థిరాభివృద్ధిని సాధించటం, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇచ్చిపుచ్చుకోవటం జరుగుతుందని, ప్రాజెక్టులకు రాయితీ రుణాలు, గ్రాంట్లను పొందవచ్చునని ఆయన చెప్పారు. చైనా వేల కోట్ల డాలర్ల పెట్టుబడులతో బిఆర్ఐని అమలు చేస్తుండగా, ఎటువంటి పెట్టుబడులు, సన్నాహాలు లేకుండా జి.డి.సి ని ప్రతిపాదించటం ఊహాజనితం మాత్రమే. ఈ సందర్భంలో మోడీ చేసిన వ్యాఖ్యలు చైనా వ్యతిరేకతను పెంచటానికి దోహదం చేస్తాయి. బి.ఆర్.ఐ లో మొత్తం 152 దేశాలు సభ్యులుగా ఉన్నాయి. ఆఫ్రికా ఖండంలోని 52, యూరప్, సెంట్రల్ ఆసియాలో 34, తూర్పు ఆసియా, పసిఫిక్ ప్రాంతంలో-చైనాతో కలిపి-25, లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాలు 22, మధ్యప్రాచ్యం, ఉత్తర అమెరికా లోని 19 దేశాలు, ఆసియా దక్షిణ, తూర్పు ప్రాంతంలోని 6 దేశాలు భాగస్వాములుగా ఉన్నాయి. వీటితో పాటు యూరోపియన్ యూనియన్ లోని 17 దేశాలు, జి 20లోని 8 దేశాలు, 30కి పైగా అంతర్జాతీయ సంస్థలు కూడా భాగస్వాములుగా ఉన్నాయంటేనే దీని ప్రాముఖ్యత ఏమిటో అర్థం అవుతుంది. ఇప్పటి వరకు ప్రపంచంలోని ఏ ఒక్క దేశం ఇంత భారీ పథకాన్ని రూపొందించి అమలు చేయటానికి పూనుకోలేదు. ఈ పథకంలో భాగస్వాములైన దేశాలలో సాంకేతిక పరిజ్ఞానంపై ఆధారపడిన ప్రాజెక్టులను చైనా నిర్మిస్తున్నది. ఆ యా ప్రాజెక్టులను నిర్మించటం కోసం ఆ దేశాలకు ద్రవ్య రూపంలో కూడా సహకారాన్ని అందిస్తున్నది. ఈ పథకంలో భాగంగా నిర్మిస్తున్న వాటిలో రైల్వేల నుండి ఉపగ్రహాల వరకు ఉన్నాయి. ఇతర అనేక పథకాలతో పాటు జల విద్యుత్ ప్రాజెక్టులు, రవాణా, ఓడరేవులు, మంచినీటి సరఫరా, పారిశుధ్యం తదితర పథకాలను అమలు చేస్తున్నది. వివిధ దేశాలలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసే కార్యక్రమాలను అమలు చేయటం వలన భాగస్వామ్య దేశాల మధ్య సరుకులు, పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానం ఇచ్చి పుచ్చుకోవటం పెరిగింది. బి.ఆర్.ఐ అమలు తీరుపై 2019లో జరిగిన సమీక్షలో దానిలో సభ్యులుగా చేరిన దేశాలు పొందుతున్న ప్రయోజనాలను పేర్కొన్నారు. అప్పటికి




ఈ పథకాన్ని ప్రారంభించి ఆరు సంవత్సరాలు అవుతున్నది. ఈ పథకంలో భాగస్వాములైన దేశాలు ఉమ్మడి నిర్మాణాల వలన ప్రయోజనం పొందు తున్నాయని, ఆ ప్రాంతాలలో అభివృద్ధి వేగం పుంజుకున్నదని, ప్రపంచ స్థాయిలో సహకారం పెరగటానికి దోహదం చేసిందని స్పష్టం చేశారు. ఉదాహరణకు బి.ఆర్.ఐకి ముందు చైనా నుండి యూరప్ దేశాలకు సరుకులను పంపటానికి ఒంటెలపై నెలల తరబడి ప్రయాణం చేయాల్సి వచ్చేది. ఇపుడు నిర్మిస్తున్న హై స్పీడ్ రైలు మార్గాల ద్వారా ఒక్కరోజు లోనే సరుకులను చైనా నుండి యూరప్‌కు, యూరప్ నుండి చైనాకు చేర్చవచ్చు. ఫలితంగా సరుకులు త్వరగా చేరటం, వాణిజ్యం విస్తరించటమే కాక, సమాచార సంబంధాలు కూడా విస్తరిస్తాయి. నిబంధనలు, పన్నులు, మేధో సంపద హక్కులు, వివాద పరిష్కార పద్ధతులు తదితరాలపై బి.ఆర్.ఐ లో భాగస్వాములైన దేశాలతో చైనా ఒప్పందాలు చేసుకున్నది. మౌలిక సదుపాయాల అభివృద్ధిలో పెద్ద ముందడుగును సాధించారు. ఆసియా, ఆఫ్రికా, యూరప్, అమెరికా ఖండాలలోని ప్రజలను సన్నిహితం చేయటంలో ఈ ప్రాజెక్టు ముఖ్యమైన పాత్ర నిర్వహిస్తున్నది. 2013-18 మధ్య కాలంలో చైనా, బి.ఆర్.ఐ దేశాల మధ్య ఆరు లక్షల కోట్ల డాలర్ల విలువైన సరుకుల వాణిజ్యం జరిగింది. ఈ కాలంలో చైనా 9,000 కోట్ల డాలర్ల పెట్టుబడులు పెట్టింది. ఆ దేశాలలో 2.50 లక్షలకు పైగా నూతన ఉద్యోగాలు కల్పించబడ్డాయి. 15 యూరప్ దేశాలలోని 50 నగరాలను చైనాతో అనుసంధానం చేసి సరుకులను రవాణా చేసే రైళ్ళు 2019 నాటికే 14,000 ట్రిప్పులను పూర్తి చేశాయి. 2018 నాటికి గ్రీస్ లోని పైరియస్ ఓడరేవు కార్యకలాపాలు ఐదు రెట్లు పెరిగాయి. ఇపుడు ప్రపంచం లోని 100 అతి పెద్ద ఓడరేవులలో 36వ స్థానంలో ఉన్నది. 2019 తర్వాత గడిచిన ఐదు సంవత్సరాలలో ఈ కార్యకలాపాలు అనేక రెట్లు అదనంగా పెరిగాయన్నది స్పష్టమే.

### అమెరికా ఆధిపత్యానికి గండి కొడుతున్న చైనా

ప్రపంచ దేశాలపై పెత్తనం చేస్తూ, కోట్లాది మందిని దారిద్ర్యంలో ముంచే విధానాలను అనుసరించాలని ఆ యా దేశాలను ఒత్తిడి చేస్తూ, యుద్ధాలను ప్రోత్సహిస్తూ, యుద్ధాలలో ప్రత్యక్ష పాత్ర వహిస్తూ లక్షలాది మంది ప్రాణాలు తీస్తున్న అమెరికా ఆధిపత్యాన్ని అన్ని రంగాలలోనూ చైనా సవాలు చేస్తున్నది. ఆర్థికంగా ప్రపంచ దేశాలను ఆదుకోవటంతో పాటు రాజకీయ, సైనిక, దౌత్య రంగాలలో అమెరికా విసురుతున్న సవాళ్ళను తిప్పికొడుతున్నది. ప్రపంచంలో వివిధ దేశాలకు అవసరమైన సమయాలలో రుణాలు, సహాయాన్ని అందించే సంస్థలు కొద్ది సంఖ్యలో మాత్రమే ఉన్నాయి. ప్రపంచ బ్యాంకు, ఐ.ఎం.ఎఫ్, ఆసియా అభివృద్ధి బ్యాంకు, చైనాకు చెందిన బి.ఆర్.ఐ, మరికొన్ని సంస్థలు ఉన్నాయి. వీటిలో బి.ఆర్.ఐ మినహా మిగిలిన సంస్థలు రుణాలు తీసుకొనే దేశాలపై కఠినమైన షరతులు పెట్టి, ఆంక్షలు విధించి, రుణాలు ఇస్తాయి. రుణాలు తీసుకున్న దేశాలు ఆ సంస్థలు విధించిన ఆంక్షలతో ప్రజలపై తీవ్రమైన భారాలను మోపాల్సి వస్తుంది. ప్రభుత్వ విధానాలు ప్రజల కొనుగోలు శక్తిని హరించి వేయటంతో కొద్ది కాలంలోనే ఆ దేశాలు సంక్షోభంలో కూరుకుపోతాయి. ఐ.ఎం.ఎఫ్, ప్రపంచ బ్యాంకుల నుండి రుణాలు తీసుకున్న తూర్పు ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలు అనేకం సంక్షోభంలో కూరుకుపోయి, దివాళా తీయటాన్ని చూశాం. 1977 నుండి సరళీకరణ విధానాలను అనుసరించిన ఫలితంగా మన పొరుగు దేశమైన శ్రీలంక తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొన్నది. ఆగ్రహించిన ప్రజలు లక్షలాదిగా ఆందోళనలలో పాల్గొనటంతో ఎన్నికైన ప్రభుత్వం పతనం అయింది. బెయిలవుట్ పేరుతో మరింత సంక్షోభంలోకి నెట్టే ఆంక్షలను విధించటంతో సంక్షోభం మరింత తీవ్రమైంది. ఈ సంస్థల షరతులను అంగీకరించకుండా స్వతంత్రంగా వ్యవహరించిన దేశాలు సంక్షోభం నుండి త్వరగా కోలుకున్నాయి. ఆంక్షలను అంగీకరించిన దేశాలు మరింత సంక్షోభంలో చిక్కుకున్నాయి. శ్రీలంకపై విధించిన ఆంక్షలు ఆ దేశాన్ని మరింత సంక్షోభంలోకి నెడతాయి. దీనికి భిన్నంగా బి.ఆర్.ఐ ద్వారా చైనా అందిస్తున్న రుణాలకు కఠినమైన షరతులను విధించటం లేదు. రుణాలు తీసుకున్న దేశాలలో సాంకేతిక పరిజ్ఞానం, మౌలిక సదుపాయాల అభివృద్ధి జరుగుతున్నది. చైనా ప్రధాన భాగస్వామిగా ఉన్న బ్రిక్స్ బ్యాంక్ కూడా రుణాలు తీసుకున్న దేశాల ప్రజలపై భారాలు విధించే, ఆ దేశాలను దివాళా తీయించే షరతులను విధించటం లేదు. ఫలితంగా చైనా దగ్గర రుణాలు తీసుకుంటున్న దేశాలు స్వేచ్ఛగా తమ దేశాలను అభివృద్ధి చేసుకొనే అవకాశం లభించింది. పేద దేశాలు దివాళా తీయటానికి కారణమౌతున్న ఐ.ఎం.ఎఫ్, ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు తదితరాల జోలికి పోకుండా బి.ఆర్.ఐ సరళంగా ఇస్తున్న రుణాలను మోడీ తెగనాడుతున్నారు. బి.ఆర్.ఐ ఇస్తున్న రుణాలు, ఈ సంస్థలు కఠినమైన షరతులతో ఇస్తున్న రుణాలకు ప్రత్యామ్నాయంగా ఉన్నాయి. దీన్ని మోడీ సహించలేక పోతున్నారు. ఈ ప్రత్యామ్నాయాన్ని పక్కన పెట్టి అభివృద్ధి చెందుతున్న దేశాలు అమెరికా, సామ్రాజ్యవాద దేశాల ఉచ్చులో చిక్కుకోవాలని మోడీ భావిస్తున్నారు. ప్రపంచంలోని ప్రతి దేశ ప్రయోజనాలకు విఘాతం కలిగేలా అమెరికా, దాని ఆధ్వర్యంలోని అంతర్జాతీయ ద్రవ్యసంస్థలు వ్యవహరిస్తున్నాయి. ఇటువంటి సమయంలో చైనా, చైనా ఆధ్వర్యంలోని సంస్థలు ఇస్తున్న రుణాలు, రాజకీయ సహకారాన్ని ప్రపంచ దేశాలు మరింత ఎక్కువగా వినియోగించుకోవాలి.

# "సేఫ్టీ ఆడిట్ గురించి చెబుతూనే ఉన్నా"
# అచ్యుతాపురం సెజ్ ప్రమాదంపై పవన్ కల్యాణ్

అచ్యుతాపురం సెజ్‌లోని 'ఎసైన్షియా అడ్వాన్స్‌డ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్'లో జరిగిన ప్రమాదంపై ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. పరిశ్రమలలో సేఫ్టీ ఆడిటింగ్ జరపాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన చెప్పారు. అధికారంలోకి వచ్చిననాటి నుంచి పరిశ్రమలలో సేఫ్టీ ఆడిట్ చేయమని చెబుతూనే ఉన్నానని ఆయన తెలిపారు. ఈవిషయంలో కంపెనీ యాజమాన్యాలు భయపడుతున్నాయని, వాళ్లకు వివరించాల్సిన అవసరం ఉందని పవన్ అభిప్రాయపడ్డారు. గురువారం ఉదయం జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు."పరిశ్రమలలో సేఫ్టీ ఆడిట్ గురించి సెప్టెంబర్‌లో చర్చించాలనుకున్నాం. కానీ, ఈ నెల చివరలోనే ఈ విషయంపై కంపెనీల ప్రతినిధులతో మాట్లాడుతాను" అని పవన్ అన్నారు. సేఫ్టీ ఆడిటింగ్ జరిగితే పరిశ్రమలు మూతపడతాయోమోనని యజమానులు ఆందోళన చెందుతున్నారని, దీని గురించి వారిని ఎడ్యుకేట్ చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కనీస భద్రత కల్పించాల్సిన బాధ్యత పరిశ్రమలపై ఉందని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. "ఎసెన్షియా అడ్వాన్స్‌డ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట కొనసాగుతున్న ఈ రసాయనిక కర్మాగారానికి ఇద్దరు యజమానులు ఉన్నారు. వీరి మధ్యన విభేదాలు ఉండటంతో సేఫ్టీ ఆడిట్ చేయించలేదు" అని పవన్ తెలిపారు.

### 'సేఫ్టీ ఆడిట్ జరగకపోవడమే కారణం'

"అచ్యుతాపురం సెజ్‌లో ప్రమాదం దురదృష్టకరం. ఈ ప్రాంతంలోనే ఇటువంటి ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని" అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. "బాధితులను కంపెనీ యాజమాన్యం పట్టించుకోలేదు. చాలా కాలంగా సేఫ్టీ ఆడిట్ జరగకపోవడమే ప్రమాదానికి కారణం. థర్డ్ పార్టీతో కూడా ఆడిట్ చేయించాలనుకున్నాం. గతంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సెజ్ యాజమాన్యాలు, పారిశ్రామిక వేత్తలు, స్టీల్ ప్లాంట్, హెచ్‌పీసీఎల్ వంటి ప్రభుత్వ సంస్థలతో సమావేశం



నిర్వహించి ప్రమాదాలు జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలనే విషయంపై చర్చించారు. ఈ ప్రమాదంలో యాజమాన్యంతో పాటు అధికార వ్యవస్థకు కూడా బాధ్యత ఉంది" అని కొణతాల తెలిపారు.

### ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

అచ్యుతాపురం సెజ్ ప్రమాద ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ప్రమాదంలో పలువురు చనిపోవడం బాధాకరమని ఆయన అన్నారు. పీఎంవో సోషల్ మీడియాలో హ్యాండిల్‌లో ఈ విషయం తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రధాని ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50వేలు ఎక్స్ గ్రేషియా అందజేయనున్నట్లు ప్రకటించారు.

### కోటి పరిహారం అందించాలి: జగన్

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లో ఫార్మాకంపెనీలో జరిగిన ప్రమాదంలో పలువురు మరణించడంపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనపై ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. వైయస్సార్‌సీపీ ప్రభుత్వం ఎల్జీ పాలిమర్స్ బాధితులను ఆదుకున్న తరహాలోనే ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున పరిహారం అందించాలన్నారు. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు.